వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 27, జూలై 2024 16 పేజీలు



# సఖి వన్ స్టాప్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

16 పేజీలో



జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :*

సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలలో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని సఖి కేంద్రాలను మహిళలు విరివిగా ఉపయోగించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం ఎక్సైజ్‌కాలనీ ఉన్న హనుమకొండ జిల్లా సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ సిబ్బందితో మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సఖి కేంద్రాలు అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించి మహిళలలో అవగాహన

# పదవి విరుపు..!



- కాంగ్రెస్ అధ్యక్షురాలి పట్ల ఎమ్మెల్యేల తీరు
- వరంగల్ జిల్లాలో పార్టీ అధ్యక్షురాలికి దక్కని గౌరవం
- ఎమ్మెల్యేల కార్యక్రమాలకు దూరం
- వర్ధన్నపేట నియోజకవర్గంలో సైతం దక్కని ప్రాధాన్యత
- కష్టకాలంలో సైతం పార్టీతోనే ఉన్న ఎర్రబెల్లి దంపతులు
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో మొదటి నుండి విభేదాలే
- ఎర్రబెల్లి శత్రువులనే ఎమ్మెల్యే దగ్గర చేసుకున్నాడని ప్రచారం

*వరంగల్ బ్యూరో ప్రభాతార్త*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి పదవి (పెదవి) విరుపులానే ఉందనే వాదన ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది గత కొంత కాలంగా ఆమె వివిధ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో కనిపిచకపోవడంతో ఈ వాదన నిజమనే భావన కలుగుతోంది. హన్మకొండ జిల్లాలో జరిగే కాంగ్రెస్ ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో తప్ప మరెక్కడ ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావు కనిపించక పోవడం పట్ల పార్టీలో తీవ్ర చర్చ సాగుతుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి ఎర్రబెల్లి స్వర్ణ, ఎన్నికల సమయంలో ప్రచార సందర్భాల్లో చురుగ్గా పాల్గొన్నారు. జిల్లాలో వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో విజయం సాధించే దిశగా కృష్ణ చేశారు. కాని ప్రస్తుతం అధ్యక్షురాలికి మాత్రం అంతే స్థాయిలో గౌరవం దక్కకపోవడంతో పార్టీలో విభేదాలు వచ్చినట్లుగా తెలుస్తోంది.



## ఎమ్మెల్యేల కార్యక్రమాలకు దూరం...

జిల్లాలో జరిగే పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలకు సైతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావులు దూరంగా ఉంటున్నారు. నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేటలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పెద్దగా పట్టించుకోవడం లేదట. ఇక తూర్పునియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ విషయం పెద్దగా చెప్పాల్సిన

వివరాలు 2 లో..

# రాజకీయ కక్షతోనే కేసీఆర్‌పై నిందలు..!

16 పేజీలో

- మేడిగడ్డ ప్రాజెక్ట్ నీటితో 18లక్షల ఎకరాలకు నీరు అందియవచ్చు
- ఆగష్టు 2లోపు 17పంపులతో రైతులకు నీళ్లివ్వాలి..
- లేని పక్షంలో 50వేల మంది రైతులకు నీళ్లివ్వాలి..!
- కాళేశ్వరంలో స్వామివారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేతలు



*కాళేశ్వరం, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండంలలోని కాళేశకవరంలో శుక్రవారం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల బృందంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ కాళేశ్వర–

# మళ్లీ పెరుగుతున్న గోదావరి...!



8 లో..

*వాజేడు, ప్రభాతవార్త:*

గోదావరి మళ్లీ ఉగ్రరూపం దాల్చుతుంది. ఎగువ ప్రాంతాలలో ప్రాజెక్టుల నీరు

# ఏసీబీ దాడులతో అధికారుల్లో కలకలం

8లో

*పరకాల-ప్రభాతవార్త:*

ఏసీబీ అధికారులు దాడులతో స్థానిక అధికారుల్లో కలకలం మొదలైంది. గురువారం పరకాల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి సబ్ రిజిస్ట్రర్ సునీత, రైటర్ బోట్ల నరేష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరళించిన సంగతి తెలిసిందే. సబ్ రిజిస్టార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించిన నేపథ్యంలో




# పదవి విరుపు...!

మొదటి పేజీ తరువాయి

అవసరం లేదు. దీంతో వరంగల్ జిల్లా అధ్యక్షురాలి పదవి పెదవి విరుపలా తయారైందని చెప్పుకుంటున్నారు. ఇక వర్ధన్నపేట నియోజకవర్గంలో అన్నీ తామై ఇన్ని రోజుల పాటు పార్టీని నెట్టుకొచ్చిన వీరి దంపతులకు ఎమ్మెల్యేగా కేఆర్ నాగరాజు వచ్చిన తర్వాత ఇబ్బందులు ఏర్పడం ప్రారంభమయ్యాయి. మొదట్లో నాగరాజు పట్ల పెద్దగా శ్రద్ధ చూపని ఈ దంపతులకు అనూహ్యంగా నాగరాజు టికెట్ దక్కించుకోవడంతో అవాక్కయ్యారు. దీంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎర్రబెల్లి దంపతుల మధ్య సైతం వర్గ విభేదాలు ఉన్నట్లుగా వెల్లడైంది. పార్టీ పదవులపై రాద్ధాంతం.. వర్ధన్నపేట నియోజకవర్గ పార్టీ పదవుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే నాగరాజు వర్సెస్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మధ్య కొంత వర్గ పోరాటం నడుస్తున్నది అనడానికి కొన్ని ఉదాహరణలు నియోజకవర్గ అధికారి ప్రతినిధిగా ఎమ్మెల్యే నాగరాజు శేఖర్‌రావు అనే ఒక లాయర్ నియమిస్తే, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణనాకు తెలియకుండా ఎలా నిర్ణయిస్తారని చెన్నారం మండలానికి చెందిన బర్ల సహదేవ్‌ను అధికారి ప్రతినిధిగా ఎన్నిక చేసింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కడియం కావ్య వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రచారానికి స్వర్ణనుపిలవలేదని స్వర్ణ వర్గం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎంఎల్‌ఏ మీద ఇలా గతంలో ఏనుమాముల మార్కెట్ వద్ద స్వర్ణ వర్సెస్ కొండ మధ్య కొంత రాద్ధాంతం జరిగింది. ఏది ఏమైనా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు స్వర్ణకు జిల్లా కాంగ్రెస్ ఎంఎల్‌ఏల మధ్య సఖ్యత లేదని జిల్లాలో చర్చ జరుగుతున్నది. దీనివల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గందర గోళం ఏర్పడింది. పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంది. అధిష్టానం చొరవ తీసుకొని పార్టీని గాడిన పెట్టకుంటే భవిష్యత్‌లో పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024 జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం

హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 26, ప్రభాతవార్త :

ఈ సంవత్సరము కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే - 2024 పరీక్షలలో మంచిఫలితాలు సాధించడానికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందినటువంటి స్టేట్ రిసోర్స్ పర్సన్స్‌చే పాఠశాల స్థాయిలో బోధించేటువంటి ఉపాధ్యాయులకు విద్యార్థులకు నిర్వహించ బోయే నేషనల్ అచీవ్మెంట్ సర్వే - 2024 పరీక్షల్లో మంచిఫలితాలు సాధించడానికి శుక్రవారం జిల్లా విద్యాశాఖ వరంగల్ వారి ఆధ్వర్యంలో మండల రిసోర్స్ పర్సన్స్‌కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణలో భాగంగా శుక్రవారం మొదటి రోజు నిర్వహించే టువంటి శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిహెచ్‌ఎస్ మాట్వాడా మరియు జిహెచ్‌ఎస్ శంభునిపేట పాఠశాల కేంద్రాలలో నిర్వహించ బడుతున్న ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఆంగ్లము, గణితము మరియు ఈవీఎస్ సబ్జెక్టులలో మండల రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఉన్నత పాఠశాల స్థాయిలో 6వ మరియు 9వ తరగతి బోధించేటు వంటి ఉపాధ్యాయులకు తెలుగు మరియు ఆంగ్లం నందు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే యందు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 3వ తరగతి మరియు 6వ, 9వ తరగతులలో విద్యార్థులకు నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు సంసిద్ధులను చేయుటకు మండల రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి వాసంతి పర్యవేక్షించి, వారిని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరికి ప్రాథమిక స్థాయి నుంచి అభ్యసన సామర్థ్యాలు పెంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహించేటువంటి నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో మంచి ఫలితాలు విద్యార్థులు సాధించడానికి ఉన్నత స్థానంలో ఉండే విధంగా అందరూ ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా, విషయం వారి సామర్థ్యాలు అందరి విద్యార్థులకు అందే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ప్రతి సబ్జెక్టు నందు కనీస సామర్థ్యాలు మెరుగుపరచడానికి కృషి చేయాలని, ఉపాధ్యాయులు మంచి ఫలితాల కోసం కృషి చేసి రాష్ట్రస్థాయిలో మరియు కేంద్రస్థాయిలో జిల్లాను ఉన్నత స్థానంలో ఉంచాలని వారు మండల రిసోర్స్ పర్సన్‌లకు సూచించారు. అదేవిదంగా జి.హెచ్.ఎస్ మట్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులతో మమేకమై తరగతి బోధనను పరిశీలించారు. ఈకార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ కె.సుభాష్ మాట్లాడుతూ నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో మంచి ఫలితాలు తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన సామర్థ్యాలు నేర్పుతూ ఉపాధ్యాయులు కూడా సబ్జెక్టు నైపుణ్యాన్ని పెంచుకునే విధంగా ఈ యొక్క శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న మండల రిసోర్స్ పర్సన్లు తదుపరి జరిగే కాంప్లెక్స్ స్థాయి సమావేశాలలో సంబంధిత ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024 పట్ల అవగాహనను ఏర్పరిచి, విద్యార్థులకు వారి వారి తరగతుల దృష్ట్యా అభ్యసం నైపుణ్యాలు మెరుగుపడే విధంగా ఈ యొక్క శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్. విజయ్‌కుమార్, జిహెచ్‌ఎస్ మట్వాడ ప్రధానోపాధ్యాయురాలు కె.అరుణ, జి.హెచ్.ఎస్. శంభునిపేట, ప్రధానోపాధ్యాయురాలు శారదా భాయ్, డిఆర్‌పిలు మరియు జిల్లా స్థాయిలో శిక్షణ పొందుతున్నటువంటి మండల రిసోర్స్ పర్సన్స్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నెలాఖరులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

## -హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

జిల్లాలో అమ్మఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా మొదటి దశలో పాఠశాలలకు మంజూరి అయిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు మొదటి దశలో ఏమైనా పనులు పెండింగ్‌లో ఉన్నది లేనిది తెలుసుకొని వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ మండలాల వారిగా ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈవోలతో మంజూరి అయిన పనులు ఎంత వరకు పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన పనుల వివరాలు మెజెర్మెంట్ బుక్కులో నమోదు అయినది లేనిది అధికారులను అడిగి తెలుసుకున్నారు. నమోదు కాకపోతే వెంటనే నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్‌రావు, డీడబ్ల్యూవో మధురిమ, జిల్లా విద్యాశాఖాధికారి డా.అబ్దుల్‌హై, సంబంధిత జిల్లా అధికారులు, ఎంఈవోలు వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.




# కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనులకు మొండి చేయి

హనుమకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనులకు మరోసారి మొండిచేయి చూపారని తెలంగాణ గిరిజన సమాఖ్య హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు శంకర్ ఆరోపించారు. శుక్రవారం హన్మకొండలోని అంబేద్కర్ సెంటర్‌లో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని కేంద్ర బడ్జెట్‌లో మొదటి నుండి గిరిజనుల పట్ల ప్రధాని నరేంద్రమోడి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. పార్లమెంట్‌లో ఆర్థిక శాఖమంత్రి నిర్మలసీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో తెలంగాణ విభజన హామీల్లో ఒకటైన ములుగులో ట్రైబల్ యూనివర్సిటీకి అధిక నిధుల కేటాయింపు లేదని మండిపడ్డారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణ విభజన హామీల అమలుకు నోచుకోలేకపోవడంతో పాటు అధిక నిధులు రాబట్టడంలో విఫలమైనందుకు వెంటనే కేంద్రమంత్రులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య నిర్మాణ బాధ్యులు మద్దెల ఎల్లేష్, జిల్లా అధ్యక్షురాలు లావణ్య రమాదేవి, జిల్లా నాయకులు ఎం.బిక్షపతి, కే.వెంకటేష్, ఆర్‌కుమార్, ధరావత్ అశోక్, అరుణ, మాలోతు స్వరూప, మంగ, పవన్, దేవరాజుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వాడగూడెం, తొండ్యాలలో వైద్య శిబిరాలు

## రాపిడ్ ఫీవర్, మలేరియా టెస్టులు

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## చుంచుపల్లి వైద్యాధికారి యమున

మంగపేట జూలై26, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని లేకుంటే వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున పేర్కొన్నారు. కోమటిపల్లి ఉప కేంద్రం పరిధిలోని తొండ్యాలలో మంగపేట వైద్యాధికారి వైశాలి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఒడగూడెంలో జ్వరంతో బాధపడుతున్న వారికి మలేరియా, రాపిడ్ ఫీవర్ టెస్టులు నిర్వహించారు. ఈవైద్య పరీక్షలు 32మందికి చేయగా 6గురికి జ్వరం ఉన్నట్లు రక్త పరీక్షల్లో తేలిందన్నారని వైద్యురాలు యమున తెలిపారు. వర్షాకాలంలో వ్యాధుల ఉధృతి ఎక్కువగా ఉంటుందని దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమన్నారు. నిత్యం త్రాగు నీరు శుభ్రత కలిగిన నీటిని కాచి చల్లార్చి త్రాగాలన్నారు. అదే విధంగా తినే ఆహారం ఎప్పటి కప్పుడు వేడిగా తినాలని నిల్వ వంటలను తినవద్దని ఆమె సూచించారు. దోమల నివారణ ముఖ్యమని దోమతెరలు వాడాలని సూచించారు. అదే విధంగా తొండ్యాలలో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించినట్లు వైద్యురాలు వైశాలి తెలిపారు. ఏదైనా ఆరోగ్యం బాగోలేకుంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అందుబాటులో ఉన్న వైద్యశాలకు వెళ్ళాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో రాంబాబు, పద్మ, భాగ్యలక్ష్మీ, రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ శారద ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అసిస్టెంట్ రవితేజ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బీసీ ఏ లో చేర్చాలి

## రాజకీయంగా ప్రాధాన్యం కల్పించాలి

## జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు

మంగపేట జూలై26, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌లను కులస్తులను బీసీ డి నుండి బీసీ ఏ లో చేర్చాలని, అన్ని రంగాల్లో ముదిరాజ్ కులస్తులకు అన్యాయం జరుగుతుందని ములుగు జిల్లా ముదిరాజ్ సభ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు అన్నారు. ఈసందర్భంగా మంగపేట తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ జబ్బారు మల్లేశ్వర్‌రావుకు వినతి పత్రాన్ని అందించారు.ఈసందర్భంగా పెద్ది నర్సింహారావు మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్, జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆదేశాల మేరకు మండల కేంద్రాల్లో ఉన్న తహశీల్దార్ కార్యాలయాల్లో అధికారులకు వినతి పత్రం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఏ లో చేర్చాలని అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నారని తెలంగాణా రాష్ట్రం కోసం ముదిరాజ్‌లు కీలకంగా వ్యవహరించారని దీనిని పాలకులు మర్చి పోయారని నర్సింహారావు విమర్శించారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. అనంతరం మంగపేట తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న మల్లేశ్వర్‌రావుకి వినతి పత్రాన్ని అందించారు.



# అధికారులు అంకితభావంతో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



*కొత్తగూడ, జూలై 26, ప్రభాతవార్త*

అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కోరారు. కొత్తగూడ మండల కేంద్రంలోని రతు వేదిక భవనంలో శుక్రవారం నిర్వహించిన కొత్తగూడ, గంగారం మండలాల అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. ప్రతి ఉద్యోగి విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో టిబి, న్యూట్రిషన్, ఎన్‌సిడి ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించాలన్నారు. సబ్‌సెంటర్స్, అంగన్వాడీ కేంద్రాలు, పిహెచ్‌సిల వారీగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, జిల్లా స్థాయి యాక్షన్‌ప్లాన్ ప్రకారం విధులు కొనసాగించాలని కోరారు. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి అభివృద్ధి సంక్షేమ పథకాలపూ సమీక్ష సమావేశాలు జరుగుతాయని, అధికారులు పెండింగ్ పనులను వెంటవెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి ధరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతి కార్యదర్శులు తమ పరిధిలోని అన్ని వసతిగృహాలను సందర్శిస్తూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు శానిటైజేషన్, వాటర్‌ట్యాంక్ శుభ్రత, క్లోరినేషన్, గ్రామాలలో క్లీనింగ్ పనులను నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కలిగించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశానంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నతపాఠశాలను, పిహెచ్‌సిని సందర్శించారు. వసతిగృహంలోని వంట గదులు, డైనింగ్‌హాల్స్, తరగతి గదులు, టాయిలెట్స్ పరిశీలించి హాస్టల్‌లో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సిలో వివిధ విభాగాలను పరిశీలించి పలు సూచనలు చేసారు. సాధరణ ప్రసవం జరిగిన కొత్తగూడ మండలం పోలవరం గ్రామానికి చెందిన మహేశ్వరితో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్ బి) లెనిన్ వత్సల్ టొప్పో, సిఇఓ నర్మద, డిఎంహెచ్ఓ కళావతిభాయి, డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యుఓ వరలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి సురేష్, తహసిల్దార్ రమాదేవి, ఎంపిడిఓ రవీంద్రప్రసాద్, వైద్యాధికారి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




## రోడ్లపై గుంతల పూడ్చివేత

*కేసముద్రం, జూలై 26, ప్రభాతవార్త*



పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను స్థానిక పోలీసులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మొరంతో పూడ్పించి చదను చేయించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మురళీధర్‌రాజు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడి వాటిలో నీళ్ల నిలిచి ప్రమాదకరంగా తయారైన పరిస్థితిలో లయన్స్‌క్లబ్ వారి సహకారంతో వాటిని మొరంతో పూడ్పించడం జరిగిందన్నారు. సుమారు రూ.30వేల విలువైన మొరం ఇందుకు ఉపయోగించడం జరిగిందన్నారు. ప్రజల సౌకర్యాన్ని ధృష్టిలో ఉంచుకొని అడిగిన వెంటనే సహకరించిన లయన్స్‌క్లబ్ వారికి ఎస్‌ఐ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఐలు కృష్ణమూర్తి, సుధాకర్, లయన్స్‌క్లబ్ చార్టెడ్ ప్రసిడెంట్ డాక్టర్ కె చంద్రశేఖర్, పూర్వ జెడ్‌సీలు చందా గోపి, ఊకంటి యాకుబ్‌రెడ్డి, యర్నం శ్రీరాములు, కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు చింతా కరుణాకర్, పరాంకుశం శ్రీహరి, కట్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుల నియామకం

*గూడూరు, జూలై 26, ప్రభాతవార్త*





తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఐజెయు) మహబూబాబాద్ జిల్లా శాఖ కార్య వర్గంలో గూడూరు మండలానికి చెందిన నలుగురు జర్నలిస్టులకు అవకాశం ల భించింది. మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఐజెయు సీనియర్ సభ్యుడు ముక్తవరం సత్యనారాయణ (వార్త), కోరె పాపయ్య (మన తెలం గాణ)లను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు జిల్లాశాఖ అధ్యక్ష, కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడిపెల్లి శ్రీహరిలు ప్రకటించారు. టియుడబ్ల్యుజె (ఐజెయు) గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక ఈనెల 25న ఏకగ్రీవంగా జరిగిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా మండలం నుండి జిల్లా కార్యవర్గంలోకి కూడా నలుగురిని తీసుకుంటున్నట్లు అదేరోజు జిల్లా అధ్యక్షుడు వెల్లడించగా శుక్రవారం సదరు నియామకాలను ప్రకటించారు. మండలం నుండి జిల్లా కార్యవర్గ సభ్యులుగా బీరెల్లి మహేష్ (టివి9), పానుగంటి శ్రీనివాస్ (సాక్షి)లను నియమిస్తున్నట్లు కూడా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రకటించారు. కాగా తమకు జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించడం పట్ల వీరు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం రూరల్,జూలై26,ప్రభాతవార్త*




మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల నాయకులు గోడిశాల వెంకన్న కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండలశాఖ ఆధ్వర్యంలోశుక్రవారం గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మికి సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో దోమల నివారణకై దోమల మందు కొట్టాలని, డ్రైనేజి కాలువలను శుభ్రం చేయాలన్నారు. వీదిలైట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జనపాడ్ జ్యోతి, సుగుణమ్మ, ఎల్లయ్య, మురళీ, కవిత, నర్సమ్మ, నాగమణి, ఉమ, భద్రమ్మ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరినాట్ల కూలీలకు వాన కవర్ల పంపిణి

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*



గూడూరుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వరినాట్లు వేస్తున్న కూలీలకు, రైతులకు కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో వాన కవర్లను పంపిణి చేసారు. రెండు రోజులుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చెప్పిన విధంగా రైతు రుణమాఫీని అమలు చేయడాన్ని హర్షిస్తూ రైతులను, వ్యవసాయకూలీలను కలిసి వారితో మాట్లాడి వారికి రెయిన్ కవర్స్ అందజేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రాసమల్ల యాకయ్య, సూర శ్రీనులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సన్మానం

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*

టియుడబ్ల్యుజే మండలశాఖ నూతన కార్యవర్గ ప్రతినిధులను, జిల్లా ప్రతినిధులను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు గూడూరులో మం డలపార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆ పార్టీ ఇతర నాయకులతో కలిసి టియుడబ్ల్యుజె మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు యాకాంబరం, మంగీలాల్‌తో పాటు బోడ రాజు, కరుణాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, పాపయ్య, సభ్యుడు శ్రీనివాస్‌లను శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులు బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, వాంకుడోతు కొమ్మాలు, అర్రెం వీరస్వామి, రాసమల్ల యాకయ్య, రవిసింగ్‌రాథోడ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అంతకుముందు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో కూడా జర్నలిస్టు సంఘ ప్రతినిధులను సన్మానించారు.

## పాఠశాల విద్యార్థులకు చాక్లెట్‌ల పంపిణి

*కేసముద్రం రూరల్,జూలై26,ప్రభాతవార్త*



శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఫౌండర్ సద్గురు శ్రీ మధుసూదన్ సాయి పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని కేసముద్రం విలేజ్ పాఠశాల విద్యార్థులకు రాగి, బెల్లం ఫౌడర్, చాక్లెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య మాట్లాడుతూ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా పిల్లలందరికి గత సంవత్సరం నుండి రాగిజావా, బెల్లం ఫౌడర్ అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సంస్థ ఫౌండర్ మదుసూదన్‌సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రోజారాణి, రమేష్, శిరీష, సుధాకర్, సుజాత, ఉమాశంకర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం రూరల్,జూలై26,ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల నాయకులు గోడిశాల వెంకన్న కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండలశాఖ ఆధ్వర్యంలోశుక్రవారం గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మికి సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో దోమల నివారణకై దోమల మందు కొట్టాలని, డ్రైనేజి కాలువలను శుభ్రం చేయాలన్నారు. వీదిలైట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జనపాడ్ జ్యోతి, సుగుణమ్మ, ఎల్లయ్య, మురళీ, కవిత, నర్సమ్మ, నాగమణి, ఉమ, భద్రమ్మ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గం

**చిట్యాల, జూలై 26, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్, పాలకవర్గ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును హన్మకొండలో మర్యాదపూర్వకంగా కలింశారు. మార్కెట్ ఛైర్‌ఫర్సన్ గుమ్మడి శ్రీదేవి-సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను



కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ఎండి రఫీ, డైరెక్టర్‌లు సంపల్లి కిషన్ రావు, మోటపోతుల సమ్మయ్య, కాణిపాక సత్యనారాయణ, వనపాకల లింగయ్య, కనకమరుగుల సంపత్, నల్లబెల్లి వజీఎందర్, భూక్య రాజు నాయక్, మెరుగు లక్ష్మీ, చిన్న చందర్, మటిక రవీందర్, నర్సింగరావు, వినయ్ కుమార్, మార్కెట్ కార్యదర్శి కనక శేఖర్, తదితరులు ఉన్నారు.




## సివిల్ ఆసుపత్రి సూపరిండెంట్ బదిలీని నిలిపివేయాలి

**-ప్రజల వేడుకోలు..!**

**చిట్యాల, జూలై 26, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో ఇంతకాలం పనిచేసిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జీడి తిరుపతి బదిలీని నిలిపివేసి ఇక్కడే కొనసాగించాలని మండల ప్రజలు, రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. గత కొంతకాలంగా ఆసుపత్రి అభివృద్ధితో పాటు, రోగులకు మెరుగైన వైద్యం అందించి, సూపరిండెంట్ డాక్టర్ జీడి తిరుపతి ఉత్తమ సేవలు కనబరిచారని తెలిపారు. మండలకేంద్రానికి పెద్ద దిక్కుగా ఉన్న సివిల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను కేటాయించకునాన, సూపరిండెంట్ ప్రత్యేక చొరవతో వైద్య సేవలకు ఆటంకాటు కల్గకుండా వైద్య సేవలను విస్తృతపరిచి తమదైన ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. సూపరిండెంట్ జీడి తిరుపతి పరకాల ఆసుపత్రికి బదిలీ చేసిన అనతరం చిట్యాలలో విధులు నిర్వహించడానికి ఎవరూ ముందుకు రావడం లేదని తెలిపారు.దీంతో వైద్య సేవలకు తీవ్ర ఆటంకం కలిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షకాల సీజన్‌లో ఆసుపత్రికి పెద్ద దిక్కుగా నిలిచిన సూపరిండెంట్ డాక్టర్ జీడి తిరుపతి బదిలీని నిలిపివేసి సూపరిడెంట్ డాక్టర్ జీడి తిరుపతి బదిలీని నిలిపివేసి చిట్యాల ఆసుపత్రిలో కొనసాగిలించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత వైద్యశాఖ అధికారులు స్పందించి, సూపరిండెంట్ బదిలిని నిలిపివేయాలని కోరుతున్నారు.

## రెడ్డిజాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా విక్రంరెడ్డి


**తొర్రూరు, జులై 26, ప్రభాతవార్త**



మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి రెడ్డి జాగృతి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.విక్రంరెడ్డి తొర్రూరు రెడ్డి సంఘం అధ్యక్షులు,రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శిగా రెడ్డి సంక్షేమం కోసం పాటుపడ్డాడని రాష్ట్ర నాయకత్వం గ్రహించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి కులస్తుల సంక్షేమం కోసం పాటుపడతానని,రెడ్డి కులస్తులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు గొప్పవరం సిఎం సహాయనిధి

**దంతాలపల్లి, జూలై 26, ప్రభాతవార్త**



పేదలకు గొప్పవరం సిఎం సహాయనిధి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు బట్టునాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలోని వివిద గ్రామాలకు చెందిన సిఎం సహాయనిధి లబ్దిదారులకు డోర్నకల్ ఎమ్మెల్చే డాక్టర్ రామచంద్రునాయక్ అదేవానుసారం శుక్రవారం పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు గుండగాని సైదులు, అనీల్, విజయ్‌కుమార్,తూర్పుతండ గ్రామ పార్టీ అధ్యక్షులు జంపయ్య,బిచ్యా తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలకు మహిళలు సిద్ధంగా ఉండాలి

**ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**

**తొర్రూరు, జులై 26, ప్రభాతవార్త,**



మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు.శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు,రాయపర్తి,పెద్దవంగర మండలాల్లోని వివిధ గ్రామ మహిళ అధ్యక్షురాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికలకు మహిళ లోకం సిద్ధంగా ఉండాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు,మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళలు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రాజర్వేషన్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అదిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు మహిళల పేరిట అమలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని,మహిళలు రాజకీయల్లో రాణించాలని కొనియాడారు,అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు కీలకంగా వ్యవహరించారని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మహిళా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షడు జాటోతు హమ్య నాయక్,తొర్రూరు,రాయపర్తి,పెద్దవంగర మండలాల అధ్యక్షులు సుంచు సంతోష్,ముద్దసాని సురేష్,రవీంరద్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మహిళ బ్లాక్ అధ్యక్షులు పింగిలి ఉష,వివిధ మండలాల మహిళ అధ్యక్షులు బూర్గుల ప్రశాంతి,చిలుక దేవేంద్ర,ఊగ మునిత,మహిళా నాయకులు హరిత,వెలుగు మహేశ్వరి,అనిత,రాణి,యశోద,గ్రామ మహిళ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మందుల ఉప్పలమ్మకు దళితరత్న అవార్డు

**నర్సింహులపేట, జూలై 26, ప్రభాతవార్త**

మండలంలోని జయపురం గ్రామానికి చెందిన మందుల ఉప్పలయ్యకు హైద్రాబాద్‌కు చెందిన ప్రగతి పౌండేషన్ అధినేత డాక్టర్ అర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దళితరత్న అవార్డును అందుకున్న సందర్భంగా పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.కాగ ఉప్పలయ్యకు దళితరత్న అవార్డు రావడంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని మాజీ ఎంపిటీసి మారపంగు వెంకన్న,యాకయ్యలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సిని ప్రముఖులు వివిద కళా రంగాలకు సంబందించిన నాయకులు, స్దానికులు ఎంపిటీసి మారపంగు వెంకన్న,యాకయ్య,ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి రాపాక సుధాకర్,అంబేద్కర్ వాది మందుల నరేష్,ధర్మారపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, జులై 26, ప్రభాతవార్త**



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పాలకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అనారోగ్యానికి గురైన బాధితులకు రూ.11 లక్షల 81 వేల మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినెయోగించుకోవాలని కోరారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ ఛైర్మన్ సురేందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు హామ్యానాయక్,రాపాక సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్,మండల అధ్యక్షులు సుంచు సంతోష్,రవీందర్ రెడ్డి,సురేష్ నాయక్,గిరగాని కుమారస్వామి,ముద్దసాని సురేష్,నల్ల శ్రీరామ్,పట్టణ వార్డు కౌన్సిలర్లు,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,పార్టీ సీనియర్ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకులంలో వైద్య శిబిరం

**నెక్కొండ, జులై 26, ప్రభాతవార్త**



అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద కోర్పోలు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వైద్యాధికారి డాక్టర్ అర్చన పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ సుధల ఆధ్వర్యంలో బాలికలను పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.98మంది పాల్గొన్న పరీక్షించగా కొంతమంది సాధారణ జబ్బులతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.వారందరికీ మందులు పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజు, రమాదేవి, గురుకులం ప్రిన్సిపాల్ రజిత, సిబ్బంది కరుణ, ఆశ కార్యకర్త జ్యోతి, ఉపాధ్యాయులు సునీత, నిజశ్రీ, లక్ష్మి, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్టాండా లేక పందుల దొడ్డా?

ప్రభాతవార్త- బాలసముద్రం:



అధ్వానంగా తయారైన తెలంగాణ రెండవ రాజధానిగా చెప్పుకునే వరంగల్‌లోని హనుమకొండ ఆర్టీసి బస్టాండ్ పరిస్థితి. తెలంగాణ రాష్ట్ర రెండవ రాజధానిగా చెప్పుకుంటున్న వరంగల్, నేడు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌గా చలామణి అవుతుంది. పేరుకు మాత్రమే పెద్ద మున్సిపల్ కార్పొరేషన్, కానీ కార్పొరేషన్‌లో నడిబొడ్డునున్న హనుమకొండ బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా తయారైంది. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షపు నీటితో బస్టాండ్ మొత్తం బురద మయమై ప్రయాణికులు బస్టాండ్‌లో కాలు పెట్టే వీలు లేకుండా ఉంది. నిత్యం లక్షలాది మంది ఈ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు. ఇప్పుడు ఎటు చూసినా బురద మయమైంది. మరో పక్క బస్టాండ్‌లోని వరంగల్ 2 డిపోలోకి వెళ్ళే దారి మొత్తం నీటితో నిండి పూర్తిగా బురదమయమై డిపోలోకి బస్సులు, కార్మికులు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అంతేగాక బస్టాండ్‌లో బురద వలన ప్రయాణికులు నడిచే పరిస్థితి ఏమాత్రం కనిపించడం లేదు. పూర్తిగా బురదమయమై పందుల దొడ్డికంటే ఘోరంగా తయారైంది. అయితే ఈ జిల్లాకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ జిల్లాలో ఇద్దరు క్యాబినెట్ హోదా మంత్రులు ఉన్నారు. అలాగే కార్పొరేషన్ పరిధిలో నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, ఇంకా అనేక మంది ప్రజాప్రతినిధులు కార్పొరేటర్లు ఉన్నారు. కానీ రాష్ట్ర రెండవ రాజధాని అయిన వరంగల్ హనుమకొండ కాజీపేట ట్రైసిటిని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత పెద్ద బస్టాండ్‌లో బస్టాండ్ చుట్టుపక్కల గుంతల రోడ్డు ఉంది. గుంతలలో నీరు నిల్వ ఉండటంతో అక్కడ ప్రయాణించే వాహనాలకు వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంది. అటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా వారు పట్టించుకోక పోవడంతో బస్టాండ్ చుట్టుపక్కల రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఒకపక్క ఆర్టీసి నష్టాల్లో ఉండటంతో ఆర్టీసి అధికారులు బస్టాండ్‌ను తాత్కాలిక మరమ్మత్తు చేయడానికి కూడా నిధులు లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ బస్టాండ్ కట్టి ఇప్పటికి 50 ఏళ్ళు అయినట్లు తెలుస్తోంది. సాక్షాత్తు రీజనల్ మేనేజర్ కార్యాలయం క్రింద ఆర్టీసి డిస్పెన్సరీ లోపల వర్షాభావంతో నీరు చేరి ఆర్టీసి డిస్పెన్సరీలో కంప్యూటర్ సిస్టమ్స్ తడిచినట్లు తెలిసింది. కరెంటు వైర్లు స్విచ్చులు తడువడంతో గత రెండు రోజులుగా ఆర్టీసి పేషెంట్లకు ఓపీలు ఇవ్వలేక, మందులు ఇవ్వలేక డాక్టర్లు ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఆర్టీసి బస్టాండుకు వచ్చే ప్రయాణికులు కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సులు కూడా లోపలికి రావడానికి గుంతలు ఎక్కువగా ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ రెండవ రాజధానిగా ఉన్న వరంగల్ హనుమకొండ కాజీపేట పట్టణాల రోడ్ల పరిస్థితిని, హనుమకొండ బస్టాండ్ పరిస్థితిని ప్రజాప్రతినిధులు గుర్తించి తక్షణమే ఎంపీ, ఎమ్మెల్యేలు, మంత్రుల నిధుల నుండి నూతన బస్టాండ్ పనులకు పూనుకోవాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా తక్షణమే బస్టాండ్ పనులు చేపట్టి కొత్త బస్టాండ్ ఏర్పాటుకు పూనుకోవాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.




## క్రీడా సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

ప్రభాతవార్త- సుబేదారి:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కోసం 325 కోట్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో క్రీడలకు పెద్దపీట వేయడం ఇదే మొదటి సారి క్రీడల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 325కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయం. క్రీడల పట్ల క్రీడాకారుల పట్ల వారు చూపిన ప్రేమ ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఇంతటి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వానికి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డికి, తెలంగాణ ఆర్థిక మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి, క్రీడల ముఖ్య సలహాదారులు ఏపీ జితేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం ఉదయం హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం వద్ద ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం క్రీడ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు క్రీడాకారులు, క్రీడ అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్టీసి వరంగల్ ఏవోగా ఎల్.రవీందర్

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి వరంగల్ అకౌంట్స్ ఆఫీసర్(ఏవో)గా ఎల్.రవీందర్‌ని నియమిస్తూ సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.సజ్జనార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బస్ భవన్లో పిఎఫ్ ట్రస్ట్ ఏవోగా ఎల్ రవీందర్ పనిచేస్తున్నారు. వరంగల్ ఏవో పనిచేస్తున్న ఆర్.లావణ్య, అవినీతి ఆరోపణతో సస్పెండ్ కావడంతో ఆ ఖాళీని రవీందర్‌తో భర్తీ చేస్తూ ఆర్టీసి ఎండి.వి. సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు.

## నయాట్రెండ్...

### కారులో కూరగాయల వ్యాపారం

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీలో కారులో కూరగాయలను విక్రయిస్తూ కొత్త ఆలోచనతో కొత్త కొత్త విధానాలతో కష్టమర్లకు ఆకట్టుకుంటూ జీవన ఉపాధిని మెరుగుపరుచుకుంటున్నారు. కారులో కూరగాయల వ్యాపారం చేస్తూ నయా ట్రెండుకు నాంది పలికారు. ఓ యువకుడు ఈ ఘటన దృష్టిని ఆకట్టుకుంది.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 ప్రభాతవార్త :

ఆర్ట్స్ కళాశాలలోని ఎన్‌సీసీ ఆర్మీ క్యాడేట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్ట్‌నెంట్ డాక్టర్ స్వామి షాద, ఏఆర్ అశోక్‌బాబుతోపాటు 50మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూలై 26న భారతదేశ చరిత్రలో మరిచిపోలేని దినం అదే కార్గిల్ విజయ దివస్ అన్నారు. ప్రాణాలు విడిచిన భారత సైనికులకు ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్స్ నివాళులర్పించారు. కార్యక్రమంలో క్యాడెట్స్ సీనియర్ అండర్ ఆఫీసర్ ఎం.రాజ్‌కుమార్, ప్రశాంత్‌భావన రమ్య, అంజన్న, జూనియర్ సీనియర్ కాడెట్స్ అందరూ పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయానికి నిధుల పెంపుపై హర్షం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో కేయూ కు నిధులు పెంచినందుకు కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ గత బడ్జెట్‌లో కేయూకు 96కోట్ల రూపాయలను కేటాయిస్తే ఈ బడ్జెట్‌లో 135కోట్ల రూపాయలను కేటాయించారు. అలాగే రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో మౌళిక వసతుల కల్పనకు 500కోట్ల రూపాయలను కేటాయించారు. కేయూకు బ్లాక్ గ్రాండ్ పెంచడానికి కృషిచేసిన వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులు పెరిగిన నేపథ్యంలో పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టువల్ అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేయాలని విశ్వవిద్యాలయ అధికారులకు డాక్టర్ వై.రాంబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ నరేందర్‌నాయక్, తిరునహరి శేషు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ బండి శ్రీను, డాక్టర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 ప్రభాతవార్త :



యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రెడ్‌రిబ్బన్ క్లబ్ వారి సహకారంతో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజుల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా 16సంవత్సరాలు పైబడిన యువత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈసదస్సుకు ముఖ్యవక్తగా విచ్చేసిన ఎస్.శ్రీనివాస్, అసిస్టెంట్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అనాలోచితమైన వ్యసనాలకు బానిసకాకుండా దూరంగా ఉండాలని, లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే నీడిల్స్ తిరిగి ఉపయోగించడం వలన కూడా ఎయిడ్స్ వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి జాగ్రత్తలు పాటించాలన్నారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్.శ్రీదేవి, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ డి.శ్రీనివాస్, డాక్టర్ జె.చందులాల్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోడపత్రికను ఆవిష్కరించిన రిజిస్ట్రార్



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజారా హిల్స్ రోడ్‌నెం.14కెబిఆర్ పార్క్ ఎదురుగా హైదరాబాద్‌లో ఉచితంగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీస్ అప్టిట్యూడ్ టెస్ట్ 2024-25విద్యాసంవత్సరానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు నిరుద్యోగులైన అర్హులైన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి ఉచిత శిక్షణకు సంబంధించిన గోడపత్రికను రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. అర్హులైన అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3లక్షలు మించకుండా ఉన్నవారు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే ఈనెల 31లోపు దరఖాస్తు నమోదు చేసుకోవచ్చునన్నారు. వీరికి ఆగస్టు 11రోజున ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి స్టడీ సర్కిల్‌లో ఉచిత వసతి, భోజనంతోకూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యయన కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డా.కె.జగన్‌మోహన్ తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో వసతి గృహ సంచాలకులు డా.ఎల్‌పి.రాజ్‌కుమార్, సహాయ రిజిస్ట్రార్ సిహెచ్.ప్రణయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

పరకాల, జూలై 27, ప్రభాతవార్త

పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకుడు చందుపట్ల తిరుపతిరెడ్డి తల్లి చందుపట్ల రాదమ్మ అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి రాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల మృతి చెందిన కొలనుపాక రాజవీరయ్య, శ్రీరామోజు వీరాచారి, ఎర్ర సత్యమ్మ, కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు నక్క చిరంజీవిని చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 న వంట కార్మికుల చలో హైదరాబాద్

**వంట కార్మికులు రూ. 10 వేలు చెల్లించాలి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ కుమారి**

*ములుగు, జూలై 26, (ప్రభాతవార్త) :*

ఏఐటియుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి మాట్లాడుతూ వంట కార్మికులకు సంబంధించిన అనేకమైన సమస్యలు పెండింగ్‌లో ఉన్నందున అవి పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ నెల 31 న చలో హైదరాబాద్ ప్రోగ్రాం పెట్టడం జరిగిందని అన్నారు. ఆ రోజు జిల్లా వ్యాప్తంగా వంటలు చేయడం జరుగదని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని సూపరింటెంట్‌కు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఇరవై ఏళ్ల పనిచేస్తున్న వంట కార్మికులకు గతంలో రూ. 1000 లు మాత్రమే ఉండేవని, గత ప్రభుత్వం దానిని 2 వేలకు పెంచడం జరిగిందని తెలిపారు. పెరిగిన కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెను చార్జీలు పెంచాలని, వేతనాలు సైతం వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. వంట కార్మికులను తొలగించకుండా జీవో విడుదల చేయాలని, విద్యార్థికి ఒక్కొరికి రూ. 25 లు మెను చార్జీలు పెంచాలని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రేస్ ప్రభుత్వం



వంట కార్మికులకు రూ. 10 వేలు వేతనం ఇస్తామని ఇంత వరకు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి పాఠశాల వంట కార్మికులు చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వంట కార్మిక నాయకులు ఆసరి లక్ష్మీ, మాలగాని కమల, పోర రాధ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య, ఏఐటియుసి జిల్లా నాయకులు ముత్యాల రాజు, ఇంజ కొమురయ్య, మాతంగి శ్యాం సుందర్, గుంజె శ్రీనివాస్, కొక్కుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## జాబ్ క్యాలెండర్ మాటెత్తని కాంగ్రేస్ ప్రభుత్వం

**నిరుద్యోగ భృతి రూ. 4 వేలు ఏమాయె**

**బిజెపి జిల్లా నాయకులు సిరికొండ బలరాం**

*ములుగు, జూలై 26, (ప్రభాతవార్త) :*



ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షులు గాదం కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మరిచారని ఆరోపించారు. ప్రతి నిరుద్యోగికి నాలుగు వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్న ప్రభుత్వం ఇంత వరకు దాని ఊసే లేదని ఆయన విమర్శించారు. ములుగు జిల్లాలోని కరకట్ట పనులకు బడ్జెట్ ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నామని, గిరిజన తండాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయించకపోవడం ములుగు జిల్లా ప్రజల దురదృష్టకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ఇల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, కిసాన్ మోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణాకర్, దండిగా వెంకన్న, బిజెవైఎం జిల్లా రాయంచు నాగరాజు, గంగిశెట్టి రాజు, సీనియర్ నాయకులు రవి రెడ్డి, ములుగు మండల ప్రధాన కార్యదర్శి బైకాని మహేందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు సంపత్, బండి బాబు, లింగంపల్లి రవీందర్, గుండెవేన శ్రీహరి, ఒజ్జల కిరణ్, విద్యా సాగర్, ఏరువా పాపిరెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంపై పోలీసుల డేగ కన్ను

**మావోలే లక్ష్యంగా భద్రతా బలగాల కూబింగ్**

**పోలీసుల విస్తృత తనిఖీలు**

*ఏటూర్‌నాగారం, జూలై 26, (ప్రభాతవార్త):*

మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ముందుస్తుగానే అప్రమత్తమైన పోలీసులు దండకారణ్యంపై డేగ కన్ను నిఘా ఏర్పాటు చేశారు. ములుగు



జిల్లా ఎస్పీ శబరీష్, ఏటూర్‌నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సిఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ల ఆధ్వర్యంలో శుక్రవారం



గొత్తికోయగూడెంలను సీఆర్‌పిఎఫ్, గ్రేహౌన్స్ బలగాలతో అడవులను జల్లెడ పడుతున్నారు. మావోలే లక్ష్యంగా భద్రతా బలగాలు కూబింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తూ అనుమానితులను విచారిస్తున్నారు. సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గొత్తి కోయ గూడెంలలో మావోయిస్టుల వాల్ పోస్టర్లను అంటించి పోస్టర్లలో ఉన్న వ్యక్తులు, అనుమానాస్పందంగా ఎవరైనా సంచరిస్తే సమాచారం అందించాలని సూచించారు. మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచిస్తున్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

**సికెఎం కళాశాలలో అమర జవాన్లకు నివాళి**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జూలై 26, (ప్రభాతవార్త)*




జూలై 26 కార్గిల్ వార్‌లో పాల్గొన్న వీర జవాన్లను వారి సాహసాలను గుర్తు చేసుకుంటూ మాతృభూమి కోసం ప్రాణత్యాగం చేసి అమరులైన జవాన్లకు వరంగల్ దేశాయిపేటలోని సికెఎం కళాశాల ప్రిన్సిపాల్, సహచర సిబ్బంది, సికెఎం ఎన్‌సిసి క్యాడెట్లు నివాళ్లర్పించారు. ఈ కార్గిల్ విజయ్ దివస్ దేశవ్యాప్తంగా ఒక పవిత్ర కార్యక్రమంగా జరుగుతోంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని నింపగలిగే కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరూ దేశ సైనిక బలగాలకు కృతజ్ఞతలు సగర్వంగా తెలియజేయాలన్నారు. అత్యంత ప్రతికూల వాతావరణం, ఎత్తయిన మంచుకొండలు, సహజ హిమగిరుల అవరోధాల నడుమ జరిగి ఈ యుద్ధంలో మన వీరజవాన్లు మాతృభూమి కోసం ప్రాణాలర్పించడం మనందరికి ఆదర్శ కావాలని, భరత మాత స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించగలడం త్యాగానికే మరో నిర్వచనంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా జవాన్లకు నివాళ్లర్పిస్తూ జైజవాన్.. జై కిసాన్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, శ్రీనివాస్, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## మళ్లీ తెరపైకి కాంగ్రేస్ నాయకుని అత్యాచార వివాదం

**న్యాయం చేస్తానని హామీ మరిచిన మంత్రి**

**న్యాయం చేయాలని బాధితురాలు వేడుకోలు**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జూలై 26, (ప్రభాతవార్త)*



గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో యువనేతగా కొండా అనుచరుడిగా చక్రం తిప్పిన గోపాల్ నవీన్ రాజ్ అప్పట్లో ఆర్థిక పరమైన లావాదేవీలు వివాదంలో ఒంటరి మహిళ అయిన అంజనీ దేవి రాంకీలో నివాసం ఉంటున్న ప్రస్తుత కాంగ్రేస్ నాయకులు అయిన గోపాల్ నవీన్ రాజును ఆశ్రయించింది. ఈ క్రమంలోనే తనపై నవీన్ రాజ్ అత్యాచారం చేశాడని మళ్లీ పంచాయతీని పరిష్కరిస్తానని పిలిచి పలుమార్లు తనను శారీరకంగా లొంగదీసుకున్నాడని సదరు బాధిత మహిళ అతని అపార్టుమెంటు ఎదుట ధర్నా చేసింది. ఈక్రమంలో ఆమె వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ విషయం మీడియాలో వైరల్ అయ్యేసరికి గత సంవత్సరం ఆగస్టులో బాధిత మహిళ ఫిర్యాదుతో నవీన్ రాజుపై వరంగల్ ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్ సిఐ డి.మల్లేష్ యాదవ్ అత్యాచార కేసు కూడా నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా బాధిత మహిళ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడనే విషయంలో గోపాల్ నవీన్‌రాజ్‌పై ఫిర్యాదు చేసేందుకు గత ఎన్నికల ముందు కొండా దంపతులను ఆశ్రయించగా ఈ విషయంలో మహిళ తప్పనిసరిగా న్యాయం చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చిన మంత్రి కొండా సురేఖ ఇపుడు పట్టించుకోవడం లేదని బాధిత మహిళ అంజనీదేవి ఆరోపించారు. ఇప్పటికైనా తన ఆవేదన అర్థం చేసుకుని మంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి న్యాయం చేయాలని లేని పక్షంలో మళ్లీ న్యాయం పోరా టం చేయడంతో పాటు ఈ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆమె హెచ్చరించారు.

## లక్ష్మీదేవిపేటలో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

**దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిని అభినందించిన ఎస్సై**

*వెంకటాపూర్, జూలై 26, (ప్రభాతవార్త) :*



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, రచయిత, రిటైర్డు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దుర్గం సూరయ్య నిరుపేద విద్యార్థులకు 60 నోటు పుస్తకాలు, 20 పలకలు, పెన్సిల్స్, ఎరేజర్‌లు, షార్ప్‌నర్స్ అంద జేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి అధ్య క్షతన శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, కాంప్లెక్స్ హెడ్మాష్టర్ చంద్రశేఖర్‌లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సేవా గుణం అందరికి ఉండదని, సూరయ్య సారు ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తగా ఎన్నో కార్యక్రమాలు చేసి, ఎంతో మందికి సహాయం చేశారని తెలిపారు. ఇంగ్లీష్ గ్రామర్ రచించి వేలాది పుస్తకాలు ప్రచురించి విద్యార్థులకు అధికారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు బండి సురేష్, కొండ్ర క్రిష్ణమూర్తి, పీడీ దీప్తి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పెండ్యాల సతేంద్రం, ఓదెల వేణు గోపాల్, సాంబయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో రైతాంగానికి పెద్దపీట

## రైతు పక్షపాతి కాంగ్రెస్ సర్కార్

### గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరిచింది

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతాంగానికి పెద్దపీట వేసి రైతు పక్షపాతి కాంగ్రెస్ తెలిసేలా చేసిందని మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ పేర్కొన్నారు.సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ఆవిర్భావం తరువాత వ్యవసాయ రంగానికి పెద్ద పీట.72,659 కోట్ల బడ్జెట్ కేటాయింపు.కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ఫసల్ బీమా యోజన పథకంలో చేరడమే కాక భీమా ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని హామీ ఇవ్వడం రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనం.కానీ గత ప్రభుత్వం కనీసం పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పాపాన పోలేదని అన్నారు.వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం అందించేందుకు దేశంలో మరే రాష్ట్రంలోలేని విధంగా మొదటి సారి బడ్జెట్ కేటాయింపు జరిగిందని అన్నారు.మహిళా సొసైటీ సభ్యులకు సభ్యులకు 10 లక్షల ప్రమాద భీమా,ఇచ్చిన మాట ప్రకార జీవన్ అన్నగారి చొరవతో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ గత పదేళ్లలో విద్యారంగానికి క్రమంగా తగ్గిస్తూ వచ్చిన బడ్జెట్‌ను కాంగ్రెస్ సర్కార్ 7.3 శాతానికి పెంచడం హర్షణీయం.తద్వారా విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య మౌళిక వసతుల కల్పన ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నూతన భవనాల నిర్మాణానికి బడ్జెట్ దోహదపడుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పేదల ఆత్మ గౌరవం అని భావించిన రేవంత్ సర్కార్ బడ్జెట్ కేటాయింపులు చేసిందన్నారు.నూటికి నూరు శాతం ఇది పేదల బడ్జెట్.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నారు.



## వార్త కథనానికి స్పందన...!

### కేజీబివి పాఠశాల ఏర్పాటుకు భవనాల పరిశీలన....

### కలెక్టర్ ఉత్తర్వులతో స్పందించిన అధికారులు....

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో కెజిబివి పాఠశాల ఏర్పాటు చేయాలని బీర్‌పూర్ మండల ప్రజలు కోరుకుంటున్నట్లు వార్త దినపత్రికలో గత రెండు నెలల నుంచి ప్రచురితమవుతున్న కథనాలకు,యువకుల ఒత్తిడితో అధికారులలో కెజిబివి స్కూల్ ఏర్పాటులో కదలిక వచ్చింది.జూన్ 19,జులై 11వ తేదిలలో వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం బీర్‌పూర్ మండలంలో కెజిబివి పాఠశాల ఎక్కడ..? విద్యాశాఖ నిర్లక్ష్యం ఇప్పటి వరకు తెరుచుకోని కెజిబివి పాఠశాలలు అనే కథనాలు వరుసగా ప్రచురితం కావడంతో పాటు యువకులు నూరా వినోద్ ఇతర నాయకులు విన్నపాలతో కెజిబివి పాఠశాల ఏర్పాటుకు అధికారులలో కదలిక వచ్చింది.అందులో భాగంగా తుంగూర్ గ్రామంలో భవనాలను గురువారం రోజు మండల ఎంఈవో భీమయ్య కస్తూర్బా సెక్రెటరీ ఆఫీసర్ అనువమ పరిశీలించారు. భవనాల పరిశీలన పూర్తి వివరాలను కలెక్టర్‌కు పంపించి అప్రూవల్ వచ్చిన తర్వాత త్వరలోనే కెజిబివి పాఠశాల ఏర్పాటు ప్రక్రియ మొదలు చేస్తామని ఎంఈవో తెలిపారు. మండలంలో కెజిబివి పాఠశాల ఏర్పాటు గురించి ముందుగా వార్తాపత్రికలో ప్రచురించి అధికారులలో కదలిక తీసుకురావడంలో కృషి చేసినందుకు గాను మండల ప్రజలు,యువకులు వార్త దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.




## కార్మికుల క్వార్టర్స్ కార్మికులకు కేటాయించండి

*రామగిరి, ప్రభాతవార్త :*

రామగిరి మండలం సెంటనరీ కాలనీలో ఆర్జి3 సింగరేణి కంపెనీకి సంబంధించిన క్వార్టర్లు గతంలో ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఇతర రాజకీయ పార్టీల వారికి క్వార్టర్లు కేటాయించారు. అట్టి క్వార్టర్లని కార్మికులు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గతంలో కేటాయించిన క్వార్టర్లను తిరిగి సింగరేణి సంస్థకే వెనక్కి తీసుకోమ్మని అధికారులకు మంత్రి శ్రీధర్‌బాబు తెలియజేయడం జరిగిందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్‌జి3 పరిధిలోని ఇతర రాజకీయ పార్టీల నాయకులు కూడా శ్రీధర్‌బాబు లాంటి ప్రజా నాయకుడిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



## కార్యదర్శులను సన్మానించిన మాజీ ఎంపీపీ

*రామగిరి, ప్రభాతవార్త :*

రామగిరి మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో తాజామాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా బదిలీపై



రామగిరి మండలంకు విచ్చేసిన గ్రామపంచాయతీల కార్యదర్శులను అదేవిధంగా రామగిరి మండలం నుండి బదిలీపై వెళ్లిన గ్రామపంచాయతీల కార్యదర్శులను స్వీట్ తినిపించి శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు చేసిన సేవలను గుర్తుచేస్తు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారాణి, సూపరింటెండెంట్ ఉమేష్, ఈసీ లక్ష్మణ్, షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ ఈజీఎఫ్ స్టాఫ్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయంలోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం సందర్శనలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకురాలు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల మ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శన శుక్రవారం జరిగింది. ఈ సందర్శనలో పెద్దపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర పూరితంగా మాట్లాడిందని, ప్రస్తుత వర్షాకాలంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిండుగా కనిపిస్తుందని, కాంగ్రెస్ కుట్రలకు ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష స్థానిక విలేకరులకు తెలిపారు.



## డిసివో రఘువరన్‌ను సన్మానించిన పిఏసిఎస్ చైర్మన్లు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా సహకార సంఘాల అధ్యక్షుల ఫోరం తరపున జగిత్యాల జిల్లాకు,జిల్లా సహకార అధికారిగా నూతనంగా డివై సిఈవోని



మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పి.మహిపాల్‌రెడ్డి, కల్లెడ ప్యాక్స్ చైర్మన్ సందీప్‌రావు,నంచర్ల ప్యాక్స్ చైర్మన్ వేణుగోపాల్,జైన ప్యాక్స్ చైర్మన్ నరేష్,రాయికల్ ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,చందోలి ప్యాక్స్ చైర్మన్ మాధవరావులు పాల్గొన్నారు.

## పశు వైద్యాధికారికి ఘనంగా వీడ్కోలు

*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండల పశు వైద్యాధికారి డాక్టర్ నితిన్ కుమార్ సిద్దిపేట జిల్లా మద్రి ముత్యాల మండలానికి బదిలీపై వెళ్లడంతో చందుర్తి మండల బిజెపి



నాయకులు శుక్రవారం వైద్యాధికారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా చందుర్తి మండల ప్రజలకు మూగ జీవాలకు సేవలు అందించి విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ వేకువ జామున్నే పాడి పశువులకు చికిత్సలు అందించి, బాధ్యతపై చెరగని ముద్ర వేసి మండల ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చిర్రం తిరుపతి, మద్రి రాజు, గడికొప్పుల జీవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూడా పశు వైద్యాధికారిని సన్మానించారు. ఇక్కడ నాయకులు బత్తుల కుమార్, పోతరాజు నగేష్ పాల్గొన్నారు.

## కాకతీయ విద్యాసంస్థలో బోనాల పండుగ

*రామగిరి, ప్రభాతవార్త :*

ఆషాడమాసాన్ని పురస్కరించుకొని రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్ రత్నాపూర్ గ్రామ పరిధిలోని కాకతీయ హైస్కూల్‌లో అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్దనే బోనంను అందంగా అలంకరించుకొని పాఠశాలకు సాంప్రదాయ దుస్తులతో హాజరుకాగా, పలువురు విద్యార్థులు పోతురాజుల విన్యాసాలతో వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం అన్నం, పాలు, పెరుగు, పసుపు, కుంకుమ, బెల్లం తదితర వాటితో బోనం చేసి అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని పాఠశాల ప్రిన్సిపాల్ రావుల కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మల్లేష్, కృష్ణమూర్తి, మమత, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# మరిపెడ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం..?

మరిపెడ,జూలై26,(ప్రభాతవార్త)

మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారికి సొంత టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల తిరుగుబాటుతో పదవీగండం ఏర్పడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలిసారి పురపాలక చైర్‌పర్సన్‌గా అరుదైన అవకాశం దక్కించుకున్న సింధూరకుమారికి ఆమె పనితీరులో ప్రజాభిమానం మరగొనకపోవడంతో పాటు వార్డు కౌన్సిలర్లతోనూ సఖ్యత కనబర్చకపోవడంతో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాల ప్రభావంతో సంబంధం లేకుండా సొంతటిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్లు 10మంది ఆమెపై తిరుగుబాటు చేశారు. అప్పటి ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు పురపాలకలోను 15వార్డులను టిఆర్ఎస్ పార్టీ గెలిపించుకొని చైర్‌పర్సన్‌గా సింధూరకుమారిని ఎంపిక చేశారు. అవిశ్వాస తీర్మానం కాపిని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పోకు అందజేసినట్లు సమాచారం. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవీకాలం 27జనవరి 2025నాటికి వీరి పదవికాలం ముగియనుంది. కాగా ఆరు నెలల సమయం ముందు సభ్యులు ఈ నిర్ణయం తీసుకోవడంపై సర్వత్ర చర్చనియాంశంగా మారింది. ఇందులో



10మంది మాత్రమే అవిశ్వాస తీర్మాణానికి పూనుకోగా మరికొంతమంది కూడా వారితో జతకట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. టిఆర్ఎస్ పార్టీతో గెలిచిన వీరంతా ఇప్పుడు స్వచ్ఛందంగా అవిశ్వాసానికి ముందుకురావడంపై పార్టీలో చర్చనియాంశంగా మారింది. అయితే అవిశ్వాసానికి కొంత గడువు ఉన్న నేపథ్యంలో కౌన్సిలర్లను టిఆర్ఎస్ నేతలు బుజ్జగిస్తారనే నమ్మకంతో చైర్‌పర్సన్ సింధూరకుమారి ఉన్నట్లు సమాచారం.

# ఏసీబీ దాడులతో అధికారుల్లో కలకలం

మొదటి పేజి తరువాయి

ఏసీబీ అధికారులు దాడులతో స్థానిక అధికారుల్లో కలకలం మొదలైంది.గురువారం పరకాల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి సబ్ రిజిస్ట్రర్ సునీత, రైటర్ బోట్ల నరేష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించిన నేపథ్యంలో మిగతా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న పలువురు అధికారులకు చెమటలు పడుతున్నాయి. ఏ సమయంలో ఏమి జరుగుతుందోనంటూ అధికారులు భయం గుప్పిట్లో పనులు చేస్తున్నారు. పరకాల రెవెన్యూ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయం నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటాయి. ఈ కార్యాలయాలతో పాటు మిగతా ప్రభుత్వ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు నిఘా పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. పరకాల పట్టణం రోజు రోజుకు అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుందనే విషయం బహిరంగంగానే వినిపిస్తుంది. ఏ చిన్న పని కావాలన్నా పనిని బట్టి ముడుపులు చెల్లించక తప్పదం లేదనే విమర్శలు ఎక్కువ గానే వినిపిస్తున్నాయి. పలు కార్యాలయాల్లో ఎలాంటి పనులు చేసుకో వాలన్నా ముందుగానే అమ్యామ్యాలు చెల్లించాల్సి వస్తోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. పేద, ధనిక, మధ్యతరగతి ప్రజలు అనే తారతమ్యం లేకుండా ఆయా కార్యాలయాల్లో పనులు కావాలంటే ముడుపులు చెల్లించాల్సిందేనంటున్నారు. అవినీతి అధికారులు లేదంటే తమ పనుల కోసం నెలల తరబడి కార్యాలయ చుట్టు తిరుగాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఏ చిన్న పనికోసం వెళ్లినా అధికారులకు డబ్బులు ముట్టజెప్పందే ఫైళ్లను ముందుకు పంపించడం లేదనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు సకాలంలో సమాచారం ఇవ్వాల్సి ఉన్నప్పటికి అధికారులు వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను నిలువుదోపిడికి గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది పనికో రేటును నిర్ణయించి తమ వసూళ్ల దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వసూలు చేసిన డబ్బుల్లో పై స్థాయి అధికారులకు వాటా ఇచ్చి తమ పనిని సులువుగా చేసుకుంటున్నారు. కింది స్థాయి అధికారులకు వాటా ఇచ్చి తమ పనిని సులువుగా చేసుకుంటున్నాఉ. కింది స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు ముడుపులు చెల్లించాల్సిందే. అప్పుడే అనుకున్న పనులు సజావుగా జరిగే అవకాశాలు ఏర్పడుతున్నాయని అంటున్నారు. లేదంటే నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఏసీబీ అధికారులు సేకరించినట్లు విశ్వసనీయ సమాచారం. ఏ సమయంలో... ఎప్పుడైనా ఆయా ప్రభుత్వ శాఖ కార్యాలయాపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఏసీబీ అధికారులు తరుచూ తనిఖీలు చేపడితే మరికొంత మంది అవినీతికి పాల్పడుతున్న అధికారులకు భయం ఉండడమే కాకుండా ప్రజలకు న్యాయం చేకూరుతుందని పలువురు భావిస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం ఎందుకో... ?

**దోమల నివారణపై పట్టింపులేదా**


**తాడ్వాయి మండలానికి సబ్ యూనిట్ అధికారి ఉన్నట్టా, లేనట్టా ...?**

**గ్రామాలను సందర్శించని మలేరియా టీమ్‌లు**

**దోమల కాటుతో ప్రజలు బెంబేలు**

మేడారం, జూలై 26, (ప్రభాతవార్త)

మారుమూల గ్రామాలలోని నివశిస్తున్న ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం ఎందుకని పలు గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. గత వారం రోజులుగా కుండ పోతగా కురుస్తున్న వర్షాలకు రోడ్లకు ఇరు వైపులా వర్షపు నీరు నిల్వ ఉంటుంది. మురుగునీరు పెరగడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఒక వైపు చె త్తా, చెదారం మరో వైపు దోమల బెడద ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దోమలను నివారించడంలో పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఈ సారి మాత్రం మలేరియా అధికారులు ఇప్పటి వరకు గ్రామాలను సందర్శించిన దాఖలాల్లేవు. మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని ఆరోపణలు వస్తున్నాయి. దోమల నివారణకు గాను దోమల మందు పిచికారి చేసేందుకు మండల సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్‌లు దోమల మందు పిచికారి చేసే సిబ్బందిని వెంట తీసుకొని గ్రామాలకు వెళ్లేవారు. వర్షాకాలం ప్రారంభమై 3వ నెల సమీపిస్తుంది. వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు బాగా పెరిగాయి. దోమ కాటుతో ప్రజలు







బెంబేలెత్తి పోతున్నారు. పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు పోయిందంటే చాలు కాళ్లు, ముఖంపై దోమ కాటుతో దద్దుర్లు వస్తున్నాయి. మలేరియా జ్వరాలు ప్రబలడంతో నానా అవస్థలు పడుతున్నారు. మండలానికి వచ్చినటువంటి మలేరియా సబ్ యూనిట్ అధికారి గ్రామాల్లోకి రాకపోయేసరికి ఉన్నట్టా, లేనట్టా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో మండల సబ్ యూనిట్ అధికారి దోమల నివారణ కోసం గ్రామాల వారిగా సందర్శించి దోమల మందును పిచికారి చేయించే వారు. ఈ విషయాన్ని జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ దృష్టికి తీసుకెళతామని ప్రజలు అంటున్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి రాక పోవడంతో పలు గ్రామాల్లోని హెల్త్ అసిస్టెంట్‌లు కూడా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా డిఎం అండ్ హెచ్ఓ దృష్టి సారించి మండల మలేరియా సబ్ యూనిట్ అధికారి మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, దోమకాటు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా నివారణ చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులతో నిత్యం మరుగుదొడ్ల క్లీనింగ్

**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

బయ్యారం,జూలై26,(ప్రభాతవార్త)



మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని మరుగు దొడ్లను దబ్బ రవి అనే విద్యార్థితో శుభ్రం చేయిస్తుండడం శుక్రవారం ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతిరోజు ఒకే విద్యార్థితో ఆ పనులు చేయి స్తుండడం వలన తల్లి దండ్రుల దృష్టికి రావడంతో వారు పాఠశాల ఉపాధ్యా యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులకు సరైన బోధన చేయకుండా ఒకే పాత్యంశాన్ని వారం పది రోజులు బోధించడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. పాఠ శాలలో పర్యవేక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మండ లంలో ఎంఈవో పర్యవేక్షణ కొరవడి ఉపాధ్యాయులు విధులను నామ మాత్రంగా కొనసా గిస్తున్నారని పలు ఆరోపణలు సైతం ఉన్నాయి. దీనిపై మండల ఎంఈవో పూల్‌చంద్‌ను వివరణ కోరగా విద్యార్థులతో మరుగుదొడ్లను శుభ్రం చేయిం చడంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు డిఈవో రామారావుకు పిర్యాదు చేస్తామని తెలిపారు.

## నేడు సింగరేణి సీఎండీ పర్యటన

భూపాలపల్లి, జూలై26, (ప్రభాతవార్త)

సింగరేణి సీఎండీ ఎన్ బలరాం భూపాలపల్లి ఏరియాలో శనివారం పర్యటించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ తెలిపారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికె 5వ గని ఆవరణలో ఉదయం 7 గంటలకు మొక్కలను నాటడం జరుగుతుందని, ఈకార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## మళ్లీ పెరుగుతున్న గోదావరి ...!

మొదటి పేజి తరువాయి



గోదావరి మళ్లీ ఉగ్రరూపం దాల్చుతుంది. ఎగువ ప్రాంతాలలో ప్రాజెక్టుల నీరు వదలడంతో శుక్రవారం గోదావరి మళ్లీ పెరుగుతూ పేరూరు వద్ద 51 అడుగులకు చేరుకుంది. మండల వ్యాప్తంగా వాజేడు, గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్యగల కొంగాల కాజ్‌వే పైకి, టేకులగూడెం జాతీయ రహదారిపైకి, పెద్దగొల్లగూడెం, చీకుపల్లి గ్రామాల మధ్యలో జాతీయ రహదారులపైకి వరద నీరు చేరడంతో పలు గ్రామాలకు మరో ఒక సారి రాకపోకలు నిలిచి పోయాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గృహాల వారిని అధికారులు అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలిస్తుండగా మండల కేంద్రంలోని నాగారం వద్ద నాలుగు ఇళ్ల నీటమునిగాయి. వీరిని స్థానిక పున రావాస కేంద్రానికి తరలించారు. పూసూరు వద్ద గోదావరి ఉధృతి తీవ్రంగా పెరుగడం ఇదలా ఉండగా, ఇంకా పై ప్రాజెక్టుల నుండి నీరు వచ్చే అవకాశం ఉండటంతో ఏటూర్‌నాగారం, వాజేడులలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటి కప్పుడు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## మా వార్డు సమస్యలను పరిష్కరించండి

**-కలెక్టర్‌కు విన్నవించిన కౌన్సిలర్**

పరకాల, జూలై 26, (ప్రభాతవార్త)

పరకాల పురపాలక సంఘం 21వ వార్డు అభివృద్ధి.పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు పరకాల పురపాలక సంఘం 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంత్ లాల్ వినతి పత్రం అందజేశారు.21వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం హన్మకొండ లోపాలనాధికారికి వినతిపత్రం ద్వారా అభ్యర్థించారు.పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.గత కొన్ని సంవత్సరాలుగా వార్డులో సమస్యలు తీష్ట వేసుకొని ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు.వార్డులో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరైన అధికారులు అలసత్వంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడం లేదన్నారు. మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యలను పరిష్కరించి వార్డు అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు.

# రిఫండ్ కోసం తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవు

### అదనపు డీసీపి రవి

*వరంగల్ క్రైమ్, జూలై 26, (ప్రభాతవార్త :*

ఆదాయ పన్ను రిఫండ్ కోసం తప్పుడు వివరాలతో రిటర్న్ సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి తెలిపారు. ఆదాయ పన్ను రిటర్న్స్ పై పోలీస్ అధికారులు, సిబ్బందికి జూమ్ మీటింగ్ ద్వారా అవగాహన సమావేశాన్ని శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసారు. వరంగ్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచనల మేరకు హైదరాబాద్ ప్రధాన కమిషనర్ 1 ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ రేంజ్ 3 హైదరాబాద్ పర్యవేక్షణలో వరంగల్ జిల్లా ఆదాయపన్ను అధికారి





మహేందర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సమావేశంలో ఆదాయపన్ను అధికారి మాట్లాడుతూ ఇటీవల కాలం ఆదాయ పన్ను చెల్లింపులు చేస్తున్న రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ వేతన ఉద్యోగులు తమ ఆదాయపన్ను వివరాలను సమర్పించే సమయంలో తప్పుడు మినహాయింపులు, డిడక్షన్లతో ఆన్ లైన్ రిటర్న్ సమర్పించి రావాల్సిన దానికన్నా ఎక్కువ మొత్తంలో రిఫండ్ క్లయిమ్ చేస్తున్నట్లుగా ఆదాయ పన్ను విభాగం నిర్వహించిన దర్యాప్తులో వెలుగు చూడటం జరిగింది. ఇదే రీతిలో తప్పుడు సమాచారంతో ఆదాయపన్ను శాఖలో దరఖాస్తు చేసిన పన్ను చెల్లింపుదారులకు ఆదాయ పన్ను విభాగం తరుపున నోటీసులు జారీ చేయడంతో పన్ను చెల్లింపుదారులు తిరిగి వారు ఐటీఆర్‌యూ ఫారం ద్వారా పన్ను సవరణ చేసి పన్ను చెల్లిస్తున్నారని ఆదాయ పన్ను అధికారి తెలిపారు. పోలీస్ ఉద్యోగులు ఆదాయ పన్ను రిటర్న్స్ సమర్పించే సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అందజేయాల్సిన పత్రాలు, ఇలా తప్పుడు వివరాలతో ఆదాయ పన్ను రిటర్న్స్ సమర్పిస్తే ఆదాయ పన్ను చట్టం క్రింద ఎలాంటి చర్యలు తీసుకో బడుతాయని అలాగే ఎక్కువ మొత్తంలో రిఫండ్ ఇప్పిస్తామంటూ ముందుకు వచ్చే దళారీలనునమ్మవద్దని అధికారులు పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఎ.ఐ రామకృష్ణ స్వామితో పాటు ఏసీపీలు, ఆర్ఐలు, ఇన్స్‌పెక్టర్లు, ఇతర పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌తో రాష్ట్రానికి ఒరిగిందేమి లేదు

### -మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి

*పరకాల, జూలై 27, (ప్రభాతవార్త*

అటు జాతీయ బడ్జెట్, ఇటు రాష్ట్ర బడ్జెట్లక తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమి లేదని పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రం నుంచి దేశాన్ని పాలిస్తున్న బిజెపికి చెందిన ఎనిమిది మంది ఎంపిలు, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుంచి ఎనిమిది ఎంపిలు ఉన్నా తెలంగాణకు బడ్జెట్‌లో దక్కించుకున్నది ఏమి లేదని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ఎంపిలు రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా అని మండిపడ్డారు. రెండు పార్టీల నాయకులు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్నికలలో గెలవడానికి చెప్పిన గాలి మాటలని, బూటకపు హామీలని తేలిపోయిందన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశలపై నీల్లు జల్లినట్లు ఉందని దుయ్యబట్టారు. బడ్జెట్‌లో ఒక్క కొత్త సంక్షేమ పథకం కూడా ప్రకటించలేదని, యాదవులు మత్స్యకారులను పట్టించుకున్నపాపాన పోలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలను పెట్టి రైతులను వంచించిదని కాంగ్రెస్ ప్రభుత్వం తన రైతు వ్యతిరేక నైజాన్ని బయటపెట్టిందన్నారు. దళిత బంధు పథకం ఊసెత్తలేదన్నారు. దళితులపై వారికి ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని బడ్జెట్ ఒంటిదొల్లా అని పేదల కోసం ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రకటించలేదన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి



బాటలో నడిపించి దేశానికే ఆదర్శంగా నిలిపిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ తన హయాంలో అభివృద్ధిలో వెనక్కి నెట్టుతుందన్నారు. ఎన్నికల ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ఎలాంటి కేటాయింపులు జరగలేదని రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ చూస్తే ఊరుకోదని ఈ సందర్భంగా విజయపాల్‌రెడ్డి హెచ్చరించారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన

### సమర్థవంతంగా నిర్వహించేందుకు కమిషనర్ సూచనలు

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జూలై 26, (ప్రభాతవార్త*

బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)ను గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మరింత సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్‌కు అధికారులు ఐసిసిసిలో నిర్వహణ కొనసాగుతున్న నేపథ్యంలో నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటును వివరిస్తూ ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా 10 జంక్షన్‌లలో అడాప్టెడ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటు జరగాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 జంక్షన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో ఎక్కువ ట్రాఫిక్ ఉన్న ప్రాంతాల్ని కెమెరాలు గుర్తించి రాడార్ సాంకేతిక ద్వారా గ్రీన్‌లైట్‌ను సూచిస్తాయని ఆయా ప్రాంతాల్లో చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని కమిషనర్‌కు అధికారులు తెలిపారు. ప్రస్తుతం 80 శాతం నిర్వహణ జరుగుతున్నదని, కంపోనెంట్లను అను సంధానం చేస్తూ పూర్తిస్థాయిలో నిర్వహణ జరిగేలా చర్యలు తీసు కోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రధానంగా నగర వ్యాప్తంగా మొత్తం సర్వెలైన్స్‌లో భాగంగా 500 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 200 కెమెరాలు పోలీస శాఖకు కేటా యించడం జరిగిందని, మిగతా 300 కెమెరాలు పౌర సేవల నిమిత్తం (బల్దియాకు సంబంధించి) రాంపూర్ డంపింగ్ యార్డులో ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో నీటిసరఫరాకు చెందిన కొన్ని వాల్వ్ వద్ద అక్రమంగా నీరు



వదలకుండా నిఘా నిమిత్తం ఏర్పాటు జరుగుతున్నదని, ఉర్సు గుట్ట, వడ్డేపల్లి చెరువు, భద్రకాళి బండ్, బంధం చెరువు ప్రాంతాల్లో 75 కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వర్షాకాలం నేపథనయంలో లోతట్టు నీటి నిల్వల స్థాయిని తెలుసుకుని ప్రజలను అధికారులు హెచ్చరించడంతో పాటు సిబ్బందిని అప్రమత్తం చేయ దానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్, ఎన్‌ఫోర్స్ మెంట్‌లో భాగంగా కెమరాల ఏర్పాటు, సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ అమర్చిన నేపథ్యంలో రూట్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా వాహనాలు డంపింగ్ యార్డుకు చేరు సమయం ఒకవేళ రూట్ మార్చి వాహనాలు వెళితే గుర్తింపు సులభతరం అవుతుందన్నారు.

ప్రజలకు విపత్తులను గురించి హెచ్చరించడానికి, పన్నుల చెల్లింపులు చేయాలని ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఐటి మేనేజర్ రమేష్, పిఎంసి ఆనంద్, కంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిని మర్యాద పూర్వకంగా కలిసి కమాండెంట్

*వరంగల్ క్రైమ్, జూలై 26, (ప్రభాతవార్త :*



ఇటీవల మామూనూర్ నాలుగవ బెటాలియన్ నూతన కమాండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన బి.రాంప్రకాష్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అంద జేశారు

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

### రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన ఇంతేజార్ గంజ్ సిఐ

*వరంగల్ క్రైమ్, జూలై 26, (ప్రభాతవార్త :*



వరంగల్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు డెకాయిట్లు సీనియర్ క్రిమినల్ కేసులో ఉన్న ముద్దాయిలు సత్ప్రవర్తనతో మెలగాలని లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇంతేజార్ గంజ్ సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు. ఎసిపి నందిరాం నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పలువురు రౌడీ షీర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గతంలో ఏమి చేశారో తెలియదని, ఇక నుంచి సత్ప్రవర్తన కల్గి ఉండాలని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాల్లో గాని, శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రౌడీషీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడిన చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సెటిల్మెంట్లు, భూదందాలు, అనవసరమైన పంచాయితీలకు వెళ్లకూడదని హెచ్చరించారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకొని బైండోవర్ చేస్తామని తెలిపారు. సత్ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లు ఎలాంటి కేసులు కాకుండా ఉంటే రౌడీషీట్ తీసివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయం లీకేజీని పరిశీలించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సునీత

*వెంకటాపూర్, జూలై 26, (ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ఇటీవల కురిసిన వర్షాలకు లీకేజీ అవు తున్న నేపథ్యంతో దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ సునీత, ఇన్స్‌పెక్టర్ అనిల్ కుమార్, ఈఓ బిల్ల శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారి వెంట ఆలయ పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు

**- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : అర్హులైన లబ్ధిదారులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో రెండుపడక గదుల ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధ్యక్షతన సంబంధిత రెవెన్యూ, ఇంజనీరింగ్, జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఐదుమండలాల్లో మంజూరైన 1145 డబుల్ బెడ్‌రూం ఇండ్లలో 615టెండర్ దశలో ఉన్నాయని, పూర్తయిన ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, గృహనిర్మాణ శాఖ నోడల్ అధికారి దామోదర్, టీజీడబ్ల్యు ఐడీసీ ఈఈ నరేందర్‌రెడ్డి, డీఈ కృష్ణకుమార్, ఏఈలు రమేష్, వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

జనగామ
వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం

**-బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం**

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :



రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను జనగామ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, గత ప్రభుత్వ అనవాయితీతోనే కొనసాగింపుగా సాగిందన్నారు. బడ్జెట్‌లో ఫీజు రియంబర్స్ మెంట్స్, మెస్‌చార్జీలపై స్పష్టత కరువైందన్నారు. యూనివర్సిటీలు అభివృద్ధికి నిధులు శూన్యంమని, ఇక స్కిల్ యూనివర్సిటీ, ప్రతీ మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాలలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఊసేలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలుపాలని ఎస్‌ఎఫ్‌ఐ తరుపున ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత బీఆర్‌ఎస్ పాలనలో యూనివర్సిటీలు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి యూనివర్సిటీల అభివృద్ధికోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. రాష్ట్రంలో ఉన్న పదకొండు యూనివర్సిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులు రావని, ఒక్క ఉస్మానియా యూనివర్సిటీకే 350కోట్లుపైగా నిర్వహణకు అవసరం అని, మరి మిగతా యూనివర్సిటీలకు కేటాయింపులు లేవన్నారు. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా పదిహేనుశాతం పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3శాతం నిధులు మాత్రమే కేటాయించారని, విద్యారంగంపై ప్రత్యేక దృష్టిపెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదని, తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు దడిగె సందీప్‌కుమార్, జిల్లా నాయకులు ఆర్య, రాజేష్, రాజు, అరుణ్, శ్రీలత పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 43మంది విద్యార్థుల ఎంపిక

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల ప్రైవేటు ఐటీఐలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్ అండ్ టీ కన్‌స్ట్రక్షన్స్, క్రైనెస్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారు జాబ్‌మేళా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన జాబ్‌మేళా కార్యక్రమంలో 132మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగా, ఇందులో ఎల్ అండ్ టీ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలో 25మంది విద్యార్థులు ఎంపిక కాగా, క్రైనెస్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో 18మంది మొత్తం 43మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులకు ఎల్ అండ్ టి తరుపున హెచ్ఆర్ కాంతారావు, క్రైనెస్ మైసూత్ తరుపున హెచ్ఆర్ శిరీష వరుణ్, హైందవి, ఏకశిల ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ చింతల రాజు నియామక పత్రాలను అందచేసి అభినందించారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయుటీఎస్ సంఘ లక్ష్యం

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :



ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయు టీఎస్ సంఘ లక్ష్యమని జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. 2024సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమం పీఆర్‌టీయు టీఎస్‌జనగామ మండలశాఖ అధ్యక్షుడు బొగ్గారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి నూకల ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాల వలన పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను, బదిలీలను రాష్ట్రశాఖ చొరవతీసుకుని ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పించడం జరిగిందని, త్వరలోనే పెండింగ్‌లో ఉన్న డీఎలను విడుదల చేయించడం, అదేవిధంగా హెల్త్‌కార్డులను తెప్పించడం మెరుగైన పీఆర్‌సీని ఇప్పించడం తదితర సమసనయల పరిష్కారం కోసం ముఖ్యమంతరితో మాట్లాడి త్వరలో వచ్చేటట్టు చూడటం జరుగుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో సానుకూలంగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేసే సంఘం పీఆర్‌టీయు సంఘం అని త్వరలోనే జీవో నంబర్ 11, 12ను సవరణ చేయించి ముఖ్యమంత్రితో మాట్లాడి ఐదువేల ఎస్జీటీ పోస్టులను మంజూరు చేయించి బీఈడీ అర్హత ఉన్నటువంటి ఎస్జీటీలకు కూడా పీఎస్ హెచ్‌ఎంలుగా పదోన్నతి కల్పించే బాధ్యత రాష్ట్ర శాఖ తీసుకుందన్నారు. మోడల్‌స్కూల్ టీచర్స్‌కు 0 10 కింద వేతనాలు అందేవిధంగా కస్తూర్బా పాఠశాలలో పనిచేసే టీచర్స్‌కి, సమాన పనికి సమాన వేతనం త్వరలో అమలు, ఉద్యోగభద్రత కల్పించే విధంగా ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్‌కి పదోన్నతులు కల్పించే విధంగా కృషిచేయడం జరుగుతుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఎండి.జలీల్, రాష్ట్ర బాధ్యులు దుర్గాప్రసాద్, పుల్లారెడ్డి, నరేందర్, రమేష్, షఫీ మహ్మద్, జిల్లా బాధ్యులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

బచ్చన్నపేట, జూలై 26 ప్రభాతవార్త :

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్‌నాయకులు బచ్చన్నపేట మండలకేంద్రంలో కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మండల నాయకులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనే పదాన్ని పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదని, పునర్విభజన చట్టం ప్రస్తావిస్తూ ఆంధ్రకి నిధులు కేటాయించింది కానీ తెలంగాణకు ఏ విషయంలోనూ నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. మోడీ తెలంగాణపై కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో ఎండి.యూసుఫ్, మాసపేట రవీందర్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు, నల్లగోని బాలకిషన్, పిస్సింటి నారాయణరెడ్డి, గంగం బుచ్చిరెడ్డి, నల్లనాగుల వెంకటచారి, జంగిటి నరేష్, మాల్యాల అఖిల్, దిడిగె రమేష్, ఎద్దు హరీష్, అల్వాల రమేష్, పిట్టల శ్రీనివాస్,బందారం క్రాంతి,కరుణాకర్, ఎల్లయ్య, నాగరాజు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## శాఖంబరీ అలంకరణలో శ్రీరాజరాజేశ్వరి అమ్మవారు

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర గుడిలో శుక్రవారం శ్రీరాజరాజేశ్వరి అమ్మవారు శాఖంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం శుక్రవారం పర్వదినం సందర్భంగా శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి వివిధ రకాలైన కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్లతో మహిళా భక్తులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి మహాపూర్ణాహుతి చేసి మహా హారతి ఇచ్చారు. శాఖంబరీ అలంకరణలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని నమ్మకం. పూజా కార్యక్రమంలో సౌమ్య, అనురాధ, భారతమ్మ, రాణి, అమృతమ్మ, రేణుక, మాశెట్టి ఉమాప్రకాష్, లత తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పాలకుర్తి, జూలై 26 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో రూ.2లక్షల వ్యయంతో నిర్మించిన మినీ వాటర్‌ప్లాంట్‌ను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల ప్రధానకార్యదర్శి బేర్‌భార్గవ్, పట్టణ అధ్యక్షుడు కాంగ్రెస్ కమ్మగాని నాగయ్యగౌడ్, పాఠశాల యాజమాన్యం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**-డీఎం అండ్ హెచ్ హరీష్ జయరాజ్**

రఘునాథపల్లి, జూలై 26 ప్రభాతవార్త :



వర్షాకాలంలో ప్రజలకు సోకే సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎం అండ్‌హెచ్ హరీష్‌రాజ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మౌలిక సదుపాయాలు పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. ఆస్పత్రిలో చేపట్టిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు పరీక్షలు నిర్వహించి సరైన మందులు అందించి ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్యసేవలు అందించాలన్నారు. వైద్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉండాలని విధులపట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి ప్రభాకర్, మండల వైద్యాధికారి కమలాసన్, సూపర్‌వైజర్లు రూస్సీ రాణి, సులోచన, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, సిబ్బంది పాండారి, వేణుగోపాల్‌రెడ్డి, యాదలక్ష్మీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పెండ్యాల యాదగిరి అక్రమ భవన అనుమతిని రద్దు చేయాలని నిరసన ధర్నా

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త

పెండ్యాల యాదగిరి అక్రమ భవన అనుమతిని రద్దు చేయాలని శుక్రవారం మున్సిపాలిటీ ముందు దళిత ప్రజా సంఘాల జేఏసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళితరత్న కల్లేపెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళిత ప్రయసంగాల జేఏసి కో కన్వీనర్ దళితరత్న తడుగుల విజయ్ మహాజన సోసలిస్ట్ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ దళితరత్న అందే రవి డిపిఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల నర్సంపేట పట్టణంలో 121 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిగా 2011లో గుర్తించి అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ వాకేటికర్ర ఆదేశాల మేరకు 121 భద్దులను నిర్ధారించి హద్దురాయిని సరేవ అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2011లో ఎమ్మార్పిఎస్



ఆధ్వర్యంలో గుడిసెలు వేశారన్నారు. తరువాత రెవెన్యూ పోలీసు సిబ్బంది కలిసి గుడిసెలపై దాడులు చేసి గుడిసెలను కాళీ చేయించడం జరిగిందన్నారు. దళిత మాదిగ గుడిసె వాసులపై 25 పోలీసులు కేసులు పెట్టరన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి 121లో కోటి రూపాయల అంబేద్కర్ భవన నిర్మాణానికి టెండర్ లక్ష రూపాయలు వేయడం జరిగిందన్నారుజ121లో సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. దానికి భిన్నంగా ఇటీవల 121 ప్రభుత్వ భూమిని 129 భూమిగా మున్సిపాలిటీ కమిషన్ నుండి భవన నిర్మాణానికి అనుమతులు పొందడం జరిగిందన్నారు. అట్టి అనుమతులు రద్దు చేయాలని మున్సిపాలిటీ అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నాగరాజుకి వినతిపత్రం అందజేశారు. మనసున్న మారాజు దొంతి మాధవరెడ్డికి దళిత ప్రయసంగాలు చేసి ప్రతినిధి బృందం త్వరలో కలిసి 121 భూమిని నివేదికను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు మంద ప్రకాష్, బోయిన్ నారాయణ, శ్రీకాంత్, దామర సుధాకర్, ఇమ్మడిలల్లి, చింతం సిద్దూ, అరుణ్, రవి కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## బాలాజీ టెక్నో స్కూల్‌లో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త




లక్నెపల్లిలో గల బాలాజీ టెక్నో స్కూల్‌లో శుక్రవారం విజయ్ కార్గిల్ దివస్ ఘనంగా నిర్వహించారు. 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో భారతదేశం ఘనవిజయాన్ని సాధించింది. దీన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ దివస్‌ను నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా బాలాజీ టెక్నో స్కూల్‌లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విద్యార్థులకు చిత్రలేఖన పోటీ నిర్వహించారు. వీర జవానుల యొక్క గొప్పదనాన్ని ఎన్‌సిసి విద్యార్థులు స్కిట్ రూపంలో ఆకట్టుకునేలా ప్రదర్శించారు. ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశానికి సేవ చేయాలని సందేశం ఇచ్చారు. ఎన్‌సిసి విద్యార్థుల రూపంలో దేశ సేవ చేయాడానికి లభించిన అవకాశాన్ని గొప్ప అవకాశంగా భావించాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి. రియాజుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సరైన వైద్య సేవలు అందించాలి

ఖానాపురం, జులై 26, ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సరైన వైద్య సేవలు అందించి సురక్షిత ప్రసవానికి ఏఎన్ఎంలు, ఆశాలు విధులు నిర్వహించాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మజ అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీ చేయించాలని ముఖ్యంగా వారికి జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు లేకుండా వైద్యాధికారులకు చూపించాలని హెల్త్ చెకప్ సరైన సమయంలో చేయించాలని, గర్భిణీ స్త్రీలలో హైరిస్క్ కేసులను గుర్తించి వైద్యాధికారుల దగ్గర పరీక్షలు చేయించి సుఖప్రసవం జరిగేలా తగు చర్యలు తీసుకోవాలనికోరారు. బదిలీపై వచ్చిన నూతన బాద్యతలు స్వీకరించిన వైద్యాధికారి డా. అరుణ్‌కుమార్, హెల్త్ సూపర్వైజర్ దేవిక, ఏఎన్ఎంలు జ్యోతి, రమ్య, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, రాంప్రసాద్‌రెడ్డి ఆశాలు పాల్గొన్నారు.



## దళిత సంఘాల ఫిర్యాదు సరికాదు

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త

పట్టణంలోని 121 సర్వే నెంబర్‌ను 129వ సర్వే నెంబర్‌గా చిత్రీకరించి అక్రమ ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని దళిత సంఘాల ఆరోపణ నిజం కాదని బాధితులు మండల శ్రీనివాస్, పెండ్యాల యాదగిరి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని ఓల్డ్ సర్వే నెంబర్ 129, న్యూ సర్వే నెంబర్ 121లో తమకు అన్ని చట్టపరమైన హక్కులు ఉన్నాయన్నారు. రిజిస్ట్రేషన్ దస్తావేజులు కలిగి ఉన్నామని ఈ సర్వే నెంబర్‌లలో ఇదివరకే పలువురు ఇంటి నిర్మాణం హక్కులతో ఉన్నారన్నారు. అదేవిధంగా తాము కూడా రిజిస్ట్రేషన్ దస్తావేజుల ఆధారంతో ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకున్నామన్నారు. ఆరోపణ చేసే సంఘాల నాయకులకు అధికారం ఉంటే వారి విషయంలో ఎందుకు అభ్యర్థన చెప్పలేదన్నారు. ఇటీవల తాము పలుమార్లు భూమిపైకి వెళ్లగా పక్క సర్వే నెంబర్ 122లో దూదిమెట్ల మల్లికార్జున్ అనే ప్రభుత్వ ఉద్యోగి అక్రమంగా పహానీలో నమోదు చేసుకొని దాని ఆధారంగా వేరొక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసి మున్సిపాలిటిలో పర్మిషన్ ఇప్పించడం, ఇజంక్షన్ ఆర్డర్ తీసుకోవడం, భూమిమీదకి రావడం దానికి మద్దతు దారులుగా ఉంటున్నవారు మా భూమికి వస్తూ ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తాము కోర్టుకు వెళ్లి ఆర్డర్ తీసుకురావడం జరిగిందని, కోర్టు ఆదేశాల ప్రకారం తాము నడుచుకుంటున్నామన్నారు. దళిత సంఘాల నాయకులు రాద్ధాంతం చేయడం సరికాదని తాము ఎక్కడ ప్రభుత్వ స్థలాలు ఆక్రమించింది లేదన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

దుగ్గొండి, జులై 26, ప్రభాతవార్త



అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపిడీవో డాక్టర్ అరుంధతి శుక్రవారం పరిశీలించారు. ముందు మూత్రశాలలను, తరగతి గదులను విద్యుత్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను లోపించకుండా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పొడిశెట్టి శ్రీనివాస్, అంగన్‌వాడి సూపర్వేజర్ జయరాణి, సుభాషిణి, శ్రీవిద్యా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు కృష్ణారెడ్డి గుడ్ బై

చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త



బిఆర్ఎస్ మండల కన్వీనర్ తాజా మాజీ వైసిపి కంది కృష్ణారెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. గత కొంతకాలంగా పార్టీ అధిష్టానం పట్ల కృష్ణారెడ్డి అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. పార్టీకి మండల నాయకత్వం లేని సమయంలో కృష్ణారెడ్డి ముందుండి పార్టీ అభివృద్ధికి గెలుపుకు ఎంతో కృషి చేశారు. కాగా తన వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్య వైద్య రంగాలకు మొండి చేయి

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య, వైద్య రంగాలకు మొండి చేయి చూపిందని ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తామన్న రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రధానమైన విద్య, వైద్య రంగాలను పట్టించుకోలేదని అరకొర నిధులతో సరిపెట్టిందని అన్నారు. రైతు భరోసాకు నిధులు కేటాయించకపోవడం శోచనీయం. 6 గ్యారంటీ అమలు, రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని, బడ్జెట్‌కు కేటాయింపులకు ఆదాయం ఎక్కడి నుండి వస్తుందో స్పష్టత లేదన్నారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ బండారం రాష్ట్ర బడ్జెట్‌తో బట్టబయలు అయిందన్నారు.

## తెలంగాణ కో ఆపరేటివ్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త



తెలంగాణ కో ఆపరేటివ్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్‌ను మెపా తెలంగాణ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెండ్యాల కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌లకు కో ఆపరేటివ్ బ్యాంక్‌లో రుణాల మంజూరుకు సహకారం అందించాలని అదేవిధంగా ముదిరాజ్‌లకు నామినేటెడ్ పదవులు వచ్చేలా కృషి చేయాలని కోరారు.

## విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త

విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 21,292 కోట్లు అనగా 7.36 నిధులు ప్రకటించింది ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఈ వైఖరిని పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్యలక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో పేర్కొంటూ ఈ బడ్జెట్ ప్రవేశపెట్టడన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అందించేటువంటి గురుకులాలకు పక్కా భవనాలు లేకుండా కనీస వసతులు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు స్కావెంజర్స్ కూడా లేరు కారణం విద్యకు సరిపడా బడ్జెట్ లేక వీరిని తీసేయడం జరిగిందన్నారు. సిడిఎస్‌యు డివిజన్ నాయకులు అజీత్, సునీల్, కిషోర్, సాయి పావని, మౌనిక, శ్రీలత, రజిత, సాయిని, సునీత తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ టూర్ పిక్‌నిక్ టూర్‌లా ఉంది

### భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, జూలై 26, ప్రభాతవార్త



బిఆర్ఎస్ ఎంఎల్ఎ, ఎంఎల్‌సిల కాళేశ్వరం టూర్ ఒక పిక్‌నిక్ టూర్‌గా ఉందని, అట్టి టూర్‌ను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం టూర్ పేరిట ప్రజలను మభ్యపెడితే బిఆర్ఎస్‌ను నమ్మె పరిస్థితిలో లేరని అన్నారు. కేసిఆర్ కుటుంబానికి వచ్చిన మాటలు ఎవ్వరికి రావని, వారి మాటలు అన్ని పచ్చి అబద్దాలు అని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ఇంకా వారి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ పర్యటనల పేరిట వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో లబ్ధి పొందాలని బిఆర్ఎస్ పార్టీ చూస్తుందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీ పథకాలకు డబ్బులను కేటాయించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. మాకు అధికారం కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు జవాబుదారి తనంగా నిస్వార్ధంగా పనిచేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా మన్నారు. రైతురుణమాఫీ చేసి తీరుతామని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భూపాలపల్లి జిల్లాకు ఒక్క ఎకరానికి నీరు పారటం లేదన్నారు. పీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్, నాయకులు చల్లూరి సమ్మయ్య, అప్పం కిషన్ తదితరులు పాల్గోన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## అతివేగం ప్రాణాంతకం

భూపాలపల్లి, జూలై26, ప్రభాతవార్త



వివిధ రకాల మోటార్ వాహనాలు నడిపే డ్రైవర్‌లు అతి వేగంగా వెళ్లరాదని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ కోరారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, టూ వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మేట్ పెట్టుకోవాలని సూచించారు. నిన్నటి రాత్రి భూపాలపల్లి మంజూర్‌నగర్‌లోని మైసమ్మ గుడి వద్ద మైదమ్ కిరణ్‌కుమార్ అనే వ్యక్తి అతివేగంగా ఐ20 స్పోర్ట్స్ కారు టిఎస్07 ఈడి8104 నెంబర్ నడపటం వలన కరెంట్ స్థంబంను గుద్ది బోల్తా కొట్టడంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. వాహనాలను అతివేగంగా నడపటం వలన ప్రమాదాలు సంబవిస్తాయని అన్నారు.

## చెన్నారావుపేట నూతన ఎంపీడీవోగా శ్రీవాణి

చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం నూతన ఎంపీడీవోగా శ్రీవాణి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పని చేసిన గోవిందరావు పదవి విరమణ చేయడంతో పోస్ట్ ఖాళీగా ఉండిపోయింది కాగా ఇటీవలే ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా కరీంనగర్ జిల్లా శంకరపట్నం ఎంపీడీవోగా పనిచేసిన శ్రీవాణి చెన్నారావుపేటకు వచ్చారు. దీంతో నూతన ఎంపీడీవోగా శ్రీవాణి శుక్రవారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన ఎంపీడీవోను కార్యాలయం ఉద్యోగులు సిబ్బంది కలిసి స్వాగతించారు. సూపరిండెంట్ దయాకర్ నెక్కొండకు బదిలీ కాగా చెన్నారావుపేట సూపరిండెంట్‌గా పనిచేస్తున్న జి. దయాకర్ నెక్కొండ మండలానికి బదిలీ అయ్యారు. బదిలీల్లో భాగంగా దయాకర్ నెక్కొండకు వెళ్లగా ఇదే స్థానంలో పర్వతగిరి మండలం నుండి సూపరిండెంట్ ఆయేషా పర్వీన్ చెన్నారావుపేటకు బదిలీ పై వచ్చి విధుల్లో చేరారు.

## పట్టణ వర్తక సంఘం అధ్యక్షునిగా రవీందర్

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ వరక్త సంఘం అధ్యక్షునిగా కూచన రవీందర్(సంగీత టెక్స్‌టైల్స్) శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవీందర్‌కు పలువురు వ్యాపార సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. బిజెపి నాయకుడు బాల్నె జగన్‌తో పాటు మరికొంత మంది రవీందర్‌ను అభినందించారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### -మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్

చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమానికి 33124 కోట్ల రూపాయలు ఎస్టీలకు 17056కోట్ల రూపాయలను ఉప ముఖ్యమంత్రి అసెంబ్లీలో విడుదల చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నర్సంపేట శాసనసభ్యులకు మండల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే బీసీల సంక్షేమానికి 9200 కోట్లు మైనార్టీ సంక్షేమానికి 3వేల కోట్లు విడుదల చేశారని ముఖ్యంగా వ్యవసాయ రంగానికి విద్యారంగానికి పెద్దపీట వేశారని ఈ సందర్భంగా గోపాల్ నాయక్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి అరకోర నిధులు విడుదల చేస్తూ అన్యాయం చేసిందన్నారు. అలాగే రుణమాఫీ అమలు దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. దీంతో ఎంతో మంది రైతులకు న్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసింది అన్నారు.

## ముద్దునూర్ గ్రామంలో వికలాంగుల బస్సు పాస్ మేళ

దుగ్గొండి, జులై 26, ప్రభాతవార్త



మండల ంలోని ముద్దునూర్ గ్రామంలో నర్సంపేట ఆర్టీసీ ఆధ్వర్యంలో వికలాంగుల బస్సు పాస్ మేళ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన వికలాంగులు కన్‌సీజన్ బస్ పాస్ పొందాలన్నారు. ప్రతి ఒక్క వికలాంగుడు కన్‌సీజన్ బస్ పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదరన్ సర్టిఫికేట్ ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలను తీసుకొని వికలాంగులు కన్‌సీజన్ బస్సు పాస్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాణి, బస్సు పాస్‌ల ఇంచార్జ్ సముద్రాల రవీందర్, పర్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, జులై 26, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలు కార్గో సేవలను సద్విని యోగం చేసుకోవాలని టిజిఎస్ఆర్‌టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ పవన కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం టిజిఎస్ఆర్‌టిసి కార్గో కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరప్రాంతాలకు సరుకులను సరైయిన సమయంలో కార్గో త్వరగా గమ్యం చేరవేస్తుంది అన్నారు. కార్గో సర్వీస్ పాయింట్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూట్ నరేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, జులై 26, ప్రభాతవార్త

మండలంలోని మందపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వనమాల మాట్లాడుతూ ఈ వర్షకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం 60మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. నాల్గురికి రక్త మూత్ర పరీక్షలు చేశారు. మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశాకార్యకర్త పాల్గొన్నారు.



## రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ

భూపాలపల్లి, జూలై26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎంపిక కాబడిన రిసోర్స్ పర్సన్‌లకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూపాలపల్లి మండల విద్యాశాఖాధికారి ఏ దేవా అద్యక్షతన జాతీయ సాధన పరీక్ష కొరకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. నవంబర్‌లో జరగబోయే జాతీయ సాధన పరీక్షలో 3వ, 6వ, 9వ తరగతి విద్యార్థులలో అభ్యసన సామార్ధ్యాలను జాతీయ స్థాయిలో పరీక్షించనున్నారు. శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్‌లు కాంప్లెక్స్ స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి విద్యార్థులను సమాయత్తం చేస్తారని అన్నారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి పరీక్షకు సన్నద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిప్రసన్న, మండల రవీందర్‌రెడ్డి, కుసుమ కృష్ణమోహన్ పాల్గోన్నారు.

## బదిలీలు చేపట్టాలంటూ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన

చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త

ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్న తమకు ప్రభుత్వం బదిలీలు చేపట్టాలంటూ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు ప్లే కార్డులు చేబుని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం బదిలీలకు నోటిఫికేషన్ వచ్చి వెబ్ ఆప్షన్స్ పూర్తయినవి కానీ బదిలీలు జరగలేదన్నారు. ఈ సంవత్సరం జూన్ జులైలో బదిలీలు జరిపిస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు మాట ఇచ్చి మోసం చేశారన్నారు. శాఖలకు బదిలీలు జరిగాయి కానీ ఆదర్శ పఠశాలలకు నిరాశే ఎదురయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆదర్శ ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్లు జీరో వన్ జీరో కింద శాలరీస్ హెల్త్ కార్డ్స్ కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

-మహిళల భద్రతకై 100కు డయల్ చేయండి

-టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్



మహబూబాబాద్,జూలై26,ప్రభాతవార్త

ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, స్నేహితులకు అవగాహన కలిగించాలని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ అన్నారు. శుక్రవారం పోలీస్‌శాఖ ఆద్వర్యంలో స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో మహిళల భద్రత రక్షణ, సైబర్‌క్రైం, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినిల రక్షణ కోసమే షీటీంలు ఉన్నాయని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఎడ్యుకేషన్ అవెరెనెస్‌తో పాటు జిల్లాలో ఉన్న షీ టిమ్స్ బృందాలు, మహిళల భద్రత రక్షణకై 100కు డయల్ చేయాలన్నారు. సోషల్‌మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్‌ఫ్రీ నెంబర్ 1930గురించి వివరించారు. సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలపై విద్యార్థులు చెడువ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ, పోలీస్ సిబ్బంది, అద్యాపక బృందం పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## గిరిజన హామీలకు తిలోదకాలిచ్చిన బడ్జెట్

కురవి,జూలై26,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు ఇచ్చిన హామిలన్నింటిని 100రోజుల్లోనే అమలు చేస్తామన్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లో ఒక్క హామికి కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్‌నాయక్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ చెవెళ్ల డిక్లరేషన్, మ్యానిఫెస్టోలో గిరిజనులకు 15రకాల హామిలు ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఇచ్చిన హామిలో కొన్నింటినైనా అమలు చేస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న గిరిజనులకు గుండుసున్నా ఇచ్చి ద్రోహం చేసిందని మండిపడ్డారు. మైదానప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన 5ఐటిడిఏలు ఏర్పాటు చేస్తామన్నా హామికి బడ్జెట్‌లో కేటాయింపులే చేయలే దన్నారు. గిరిజనులకు ప్రత్యేకంగా హక్కుల కమిషన్ ఏర్పాటు వంటి హామిలపై కనీస గ్యారెంటి కూడా ఇవ్వకుండా గిరిజనులను మోసం చేసిందన్నారు.

## అమర జవాన్ల త్యాగాలు మరువలేనివి

-మాజీ ఎమ్మెల్యే ధర్మారావు

మరిపెడ,జూలై26,ప్రభాతవార్త



దేశ రక్షణ కోసం రాత్రి,పగలు నిద్ర ఆగారాలు లేకుండా ఎముకలు కొరికే చలిని కూడా లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలను అర్పించి అమరులైన వీరజవాన్ల త్యాగాలు మరువలేనివని హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కార్గిల్ స్థూపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు గాదె రాంబాబు అధ్యక్షత కార్గిల్ దివాస్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థూపంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో యువతియువకులు దేశ రక్షణ కోసం సైనికుల్లో చేరాలని పిలుపునిచ్చారు. దేశరక్షణ కోసం పోరాడి అమరులైన వారికి మనం ఎంతో రుణపడి ఉన్నామని వారిని స్మరించు కోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గంగాధర్, నాయకులు రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షశాస్త్రంలో పిహెచ్‌డి పట్టా పొందిన ప్రమోద్‌కుమార్

బయ్యారం,జూలై26,ప్రభాతవార్త



వృక్షశాస్త్రంలో ఫిటోకెమికల్ అనాలసిస్, ఫార్మకోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్‌పై చేసిన రిసెర్చ్‌కు గాను బి.యు యూనివర్సిటి నుండి బయ్యారం మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఉమ్మగాని ప్రమోద్‌కుమార్ పిహెచ్‌డి పట్టా తీసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ సెంట్రల్ ఆఫ్స్ ఒక్యూబి టీం, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించి సంతోషం వ్యక్తం చేశారు.

## రోడ్ల మరమ్మత్తు చేపట్టాలి

-దుడ్డెల రామ్మూర్తి

మహబూబాబాద్,జూలై26,ప్రభాతవార్త



ఇటీవల కురిసన వర్షాలకు అస్తవ్యస్తంగా మారిన రోడ్లను మరామత్తు చేయించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. శుక్రవారం నాయకులతో మండలంలోని మాదాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని దళితవాడలో రోడ్లన్ని బురదమయం కావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డుకు ఇరువైపుల చెత్తచెదారం పెరుకపోవడంతో దోమలు విజృంభించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. వీదిలైట్లు గత మూడు నెలల నుండి వెలుగలట్లేదని చీకట్లోనే కాలం వెల్లదీస్తున్నారన్నారు. వెంటనే సంబందిత అధికారులు చోరవ తీసుకొని మరామత్తు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సమ్మయ్య, ఎలేందర్, యాకన్న, వెంకన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి

-పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,జూలై26,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి మొండిచేయి చూపిందని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆరు గ్యారెంటిల గారడితో విద్యార్థులను బురిడి కొట్టించిందన్నారు. విద్యారంగానికి ఇస్తానన్న 15శాతం నిధులు ఇవ్వకుండా కేవలం 7.3శాతం కేటాయించడం శోచనీయం అన్నారు. వెంటనే బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి 30శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి విదివిదానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సిద్దు, ప్రకాష్, దినేష్, మహేదర్, అకిల్, ప్రమోదర్, రాజేష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న మానుకోటకు బెల్లయ్యనాయక్

మహబూబాబాద్,జూలై26,ప్రభాతవార్త



రాష్ట్ర ఎస్టి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా తేజావత్ బెల్లయ్యనాయక్ నియామకం అయిన తర్వాత తొలిసారి ఈ నెల 28న మహబూబాబాద్‌కు రానున్నట్లు టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న బెల్లయ్యనాయక్ మహబూబాబాద్‌కు రానున్న నేపథ్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సన్మాన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎంపి పొరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ హాజరవనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, గ్రామపార్టీ అధ్యక్షులు, ఎస్‌యుఐ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ ఓబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షుడు బోడ రవినాయక్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు సీతారాములు, మేకల శివయాదవ్, శంకర్‌నాయక్, రామచంద్రు, రాజేందర్‌గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో డ్రైడే ఫ్రైడే

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,జూలై26,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని 25వ వార్డులో శుక్రవారం డ్రైడే ఫ్రైడేను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్నలు మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్, బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వఉండకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులను అరికట్టేందుకు దోమల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ ఖలీల్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెపల్లి శ్రీనివాస్, మార్నేని కిరణ్, శ్రీను, ఏఎన్‌ఎం దీన, ఆశా కార్యకర్తలు రమాదేవి, కళావతి, విజయ, ఆర్.పి రేష్మ, పద్మ, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చిన్నగూడూరు,జూలై26,ప్రభాతవార్త

నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ, షీ టీం ఎస్సై సునందలు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం జిల్లా అధనపు ఎస్పి చెన్నయ్య ఆధ్వర్యంలో మండలంకేద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సైబర్‌క్రైమ్స్, మూడనమ్మకాలు, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో ఫొన్‌కాల్స్, వాట్సప్‌కాల్స్ మాట్లాడోద్దని సూచించారు. సైబర్ నేరాలు, లా అండ్ ఆర్డర్ సేవలు, 1930, ఫొక్సో చట్టం, బాల్యవివాహాల చట్టం, లేబర్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వ్యక్తిగత ఫొటోలను సోసల్‌మీడియాలో పోస్టు చేయోద్దన్నారు. ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే వెంటనే షీ టీమ్స్‌ను సంప్రదించాలన్నారు. షీ టీమ్ వాట్సప్ నెంబర్: 8712656935, 7901142009కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం కళాజాత బృందం చేత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం రవికుమార్, షీ టీమ్ సిబ్బంది రమేష్, పార్వతి, భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మాయమాటలతో రైతులను మోసం : బిఆర్ఎస్

## అర్హులు అందరికి రుణమాఫీ ఇవ్వాలి



నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, వర్కింగ్ అధ్యక్షులు వరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్‌లు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....ఎన్నికల్లో గద్దెనెక్కేందుకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చిందని, ఇందులో భాగంగా రైతులకు పట్టాపాసు బుక్కు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ నేడు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డును ప్రమాణీకరంగా తీసుకుని ఇంటిలో కేవలం ఒక్కరికే రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేస్తుందన్నారు. ప్రస్తుతం మొదటి దశలో రూ. 1లక్షలోపు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి అందులో సగం మందికూడ రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. రుణమాఫీతో రైతులను మోసం చేయడమే కాకుండా రైతులకు పంటపెట్టుబడి రైతు బంధు ఇవ్వకుండా కమిటీలు...ప్రజల అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన చేస్తు రైతులను ఇబ్బందులకు గురిచేస్తు, ఇన్ని ఎకరాలు ఇస్తాం, అన్ని ఎకరాలకు ఇస్తామని రోజులు గుడుపుతూ రైతులను మోసం చేయడం కాదా అన్నారు. మరోక మోసం గృహలక్ష్మి పేరుతో 2వందల యూనిట్ల వరకు ఉచితవిద్యుత్ ఇస్తున్నామని చెప్పి అదార్‌లింక్ కాలేదు, ఆలింక్, ఈ లింక్ కాలేదని ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటు, ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియకుండా చివరకు గృహలక్ష్మి విషయంలో ప్రజలను పట్టించుకోకపోవడం నిజం కాదా అన్నారు. మండలంలో 8వేల గృహలక్ష్మి లబ్ధిదారులుంటే కేవలం 4వేల మంది లబ్దిదారులకే బిల్లు ఇస్తున్నారని, మిగితా వారికి 0బిల్లు రావడం లేదని ఇదోక మోసం కాదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న మోసాలను రైతులు గమనిస్తున్నారని ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రైతులను, ప్రజలను మోసం చేయకుండా అర్హులందరికి రుణమాఫీ, రైతు బంధు, గృహలక్ష్మి లబ్దిదారులకు 0బిల్లు వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రజా, రైతు సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బత్తిని అనీల్‌గౌడ్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, బీముడు, వెన్నాకుల శ్రీనివాస్, పులి రామచంద్రు, ఆకుతోట సోమనర్సయ్య, ఎండి రహెమాన్, ఎచ్ అశ్విన్, రాగిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూడి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ నిర్వహణ అధికారి మర్సకట్ల అనీల్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పిచ్చి మొక్కలను, ముండ్ల కంచెలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం బంటు కవిరాజు, రఘురాం, భూక్య నాగేశ్వర్‌రావు, పెద్దూరి వెంకటేశ్వర్లు, ఎనమాల సుధాకర్, లదే మహేందర్, కందికొండ బాబు, దేశెట్టి యాకన్న, సుభాష్, కూన సతీష్ అధ్యాపకేతర బృందం లక్ష్మన్, ప్రదీప్, రమ, వెన్నెల, బిక్షంలతోపాటు ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు పాల్గొన్నారు.

## రైతు బీమాకు ఆఖరుతేది ఆగష్టు 5

నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త

కొత్తపాసు పుస్తకాలు పొంది ఇప్పటివరకు రైతు బీమాలో నమోదు కానీ రైతులు 2024 రైతు బీమాకొరకు ధరఖాస్తు చేసుకోవడానికి ఆగష్టు 5 చివరి తేది ఐనందున రైతులు సకాలంలో ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొత్తగా 937 మంది రైతులకు పాసుపుస్తకాలు వచ్చాయని, ఇందులో 250మంది రైతులకు సంబందించిన వివరాలు మండల వ్యవసాయశాఖ రావల్సి ఉందన్నారు. కొత్తగా పాసు పుస్తకాలు అందిన రైతులు రైతు బీమా ఇన్సురెన్స్ ఫాంలో వారివారి వివరాలను నింపి ఆగష్టు 5లోపు తమ కార్యాలయంలో అందచేయాలని, ఏమైన సమాచారం కొరకు ఏఈఓలను సంప్రదించవచ్చునని సూచించారు.

## వ్యవసాయానికి 25శాతం నిధులు కేటాయించడం హర్షనీయం

నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి 25% నిధులు కేటాయించడం హర్షనీయమని తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ...చరిత్రలో ఎన్నడు లేని విదంగా వ్యవసాయ రంగానికి పెద్దపీఠ వేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీకి ప్రతి బడ్జెట్‌లో పేరుకే నిదులు కేటాయించి వాటిని ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన మా ప్రభుత్వం నిదులు కేటాయించి వెంటనే రైతులకు అందచేస్తుందన్నారు. అదే విదంగా వరిపంటకు అందచేస్తామన్నా బోనస్ డబ్బులకు ఈ బడ్జెట్‌లోనే ప్రవేశ పెట్టడం, రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ రంగానికి పెద్దపీఠ వేస్తు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతోపాటు మంత్రి వర్గానికి రాష్ట్ర కిసాన్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## చెట్లకొమ్మలను తొలగించిన పోలీసులు

### అభినందిస్తున్న ప్రజలు

నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త



అధిక వేగంతో వీసిన గాలిదుమారానికి తొర్రూరు.. నెల్లికుదురు రోడ్డుపై శుక్రవారం పెద్దపెద్ద చెట్లు విరిగిపడి వాహనదా రులకు ఇబ్బందులు తలెత్తడంతో విషయం తెలుసుకున్న ఏఎస్ఐ యాకయ్య, సిబ్బందితో హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకుని స్వయాన పోలీసులే చెట్లకొమ్మలను రోడ్డునుండి తొలగించడంతో ప్రయాణీకుల సమస్యను తీర్చడంతో వాహనదారులు, ప్రజలు పోలీసుల పనితీరును అభినందిస్తున్నారు.

## ఎస్సైకి బిఆర్ఎస్ శ్రేణులు సన్మానం

నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సైగా విచ్చేసిన రమేష్‌బాబును శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో మండల బిఆర్ఎస్ శ్రేణులు మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శాలువాతో సన్మానించినట్లు మండల పార్టీ అధ్యక్షులు వరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, బిఆర్ఎస్ శ్రేణులు బత్తిని అనీల్‌గౌడ్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్ యాదవ్, వెన్నాకుల శ్రీనివాస్, పులి రామచంద్రు, బీముడు, ఆకుతోట సోమనర్సయ్య, ఎండి రహెమాన్, ఎచ్ అశ్విన్, మంద అశోక్, రాగిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు వేయాలని నాట్లు వేసి నిరసన

తొర్రూరు, జూలై 26, ప్రభాతవార్త

తొర్రూరు మున్సిపాలిటీలోని 9వ వార్డు గోశాల ముందు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు శుక్రవారం బురద మయంగా ఉన్న రోడ్డుపై వరి నాటు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని అనేకసార్లు మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్‌కు చెప్పినప్పటికీ పట్టించుకోకుండా సిసి రోడ్లు వేయకపోవడంతో చినుకు పడితే చిత్తడిగా మారుతుందని, దీంతో ఇతర పనులకు ఇంట్లో నుంచి బయటికి వెళ్లలంటే జారీ పడిపోతున్నామని, టూవీలర్లు కనీసం నడవకుండా ఉండడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నామని, మా ప్రాంతంలో ట్రాక్టర్లు సిస రోడ్లు నిర్మాణానికి ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఆ వాహనాల రాకపోకల వలన రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి బురద మాయంగా మారిపోయిందని వాపోయారు. ఇండ్లు ఉన్న దగ్గర సిసి రోడ్డు వేయకుండా ఖాళీ ప్లాట్లు ఉన్న ప్రాంతంలో సిసి రోడ్లు వేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సిసి రోడ్లు వేయాలని కోరారు. ఈ నిరసనలో స్థానికులు డాక్టర్ సోమశేఖర్, గూడెల్లి ప్రేమలత, మోటం శివ, మోటం లక్ష్మి, దండే అరుణ, ప్రవీణ రాణి, జీలకర పూలమ్మ, లింగమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.



## కామ్రేడ్ చంద్రశేఖర్ మరణం తీరనిలోటు

నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త



సిపిసిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు, కంట్రోల్ కమిషన్ చైర్మెన్ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మరణం తీరనిలోటని అపార్టీ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ముంజంపల్లి వీరన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 5దశాబ్దాలుగా పార్టీలో వివిద హోదాల్లో సేవలందిచారన్నారు. రైతాంగ పోరాటంలో పాల్గొని ఉద్యమాన్ని నిర్మించాదన్నారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖరన్న సంతాపసభను ఈ నెల 28న ఖమ్మం ఎస్సార్ పంక్షన్‌హల్‌లో నిర్వహించనున్నందున అధిక సంఖ్యలో కామ్రేడ్లు, సానుభూతి పరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మల్లేష్, వెంకన్న, రాములు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యరంగానికి ప్రాధాన్యత లేదు

నెల్లికుదురు, జూలై 26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యత లేదని టిపిటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి సిద్దోజు కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలేరు జడ్పిఎచ్ఎస్ విశ్రాంతి సమయంలో విలేకరులతో మాట్లాడుతూ.... విద్యా రంగానికి ప్రభుత్వం మాటల్లో చెప్పినట్లు చేతల్లో లేదన్నారు. విద్యారంగానికి గత ప్రభుత్వాలు ఇచ్చిన ప్రాధాన్యతనే ఈ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాదాన్యత లేవపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, హరీష్, నర్సయ్య, స్రవంతి, మహేష్, సునిత తదితరులు పాల్గొన్నారు.



# మేకలను దొంగిలించిన నిందితుల అరెస్ట్

*జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :*

ఇంటిముందు కట్టేసిన మేకపోతులను దొంగిలించిన వారిని పట్టుకుని కేసునమోదు చేసినట్లు సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. ఈనెల 15న గూడెపు మహేశ్వరి, పిట్టల జంపన్న ఇంటిముందు కట్టివేసిన మూడు మేకపోతులను దొంగిలించినట్లు ఈనెల 24వ తేదీన పోలీసులకు పిర్యాదు చేయగా ఎస్ఐ భరత్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన మిర్యాల చిన్న నర్సయ్య, మిరియాల సురేష్ (జువేనైల్) అనే వ్యక్తులు జనగామలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన గూడెపు మహేశ్వరి, జంపన్నలకు చెందిన మేకలను నవాబుపేట అంగడిలో ఒక గుర్తుతెలియని వ్యక్తికి అమ్మి వారి ఆటోలో తిరిగి వస్తుండగా సూర్యాపేట రోడ్డులోని శుభమస్తు ఇన్రా ప్రాజెక్టువద్ద ఎస్ఐ భరత్ వాహనాలు తనిఖీ



చేస్తున్న క్రమంలో ఇరువురిని పట్టుకోవడం జరిగిందన్నారు. వీరివద్దనుంచి మేకలు అమ్మగా వచ్చిన డబ్బులు రూ.21వేలు స్వాధీనం చేసుకుని ఆటోను సీజ్‌చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

*పరకాల, జులై 27, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో హన్మకొండ జిల్లాకి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం, ఆరు గ్యారంటీల అమలుపై స్పష్టత ఇవ్వకపోడం పట్ల పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు దేవునూరి మేఘనాథ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో హన్మకొండ జిల్లాకి ఇచ్చింది గాడిద గుడ్డు అని, బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా పేరు ప్రస్తావించకపోవడం విడ్డూరమని అన్నారు. జిల్లా నుండి గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 6 గ్యారంటీల అమలుపై స్పష్టత లేదని అన్నారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి మాట్లాడుతూ బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సమన్వయం చేయలేదని, సెక్యూలర్ ప్రభుత్వం అని చెప్పుకునే తబ్వీకి జమాత్ సంస్థకి 2.4 కోట్ల నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. రంజాన్ తోఫా గురించి ప్రస్థావించి హిందు పండుగల గురించి ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కేటియించలేదు అని చెప్పిన రేవంత్‌రెడ్డి బడ్జెట్ సారాంశాన్ని పూర్తిగా చదవాలని అన్నారు. రైల్వేకి 970 కోట్ను, మైనార్టీ సంక్షేమానికి 912 కోట్లు, అంగన్వాడి, మహిళల కోసం 1200 కోట్లు, ఉపాధి హామీకి 32400 కోట్లు, వడ్ల కొనుగోలు కోసం 186500 కోట్లు, వ్యవసాయ ఆధునీకరణ కోసం 10345 కోట్లు కేటాయించిందని 14 ఆర్థిక నిధుల 8వేల కోట్లు, 15 ఆర్థిక నిధులు, 11వేల కోట్లు, జీఎస్టి పన్నుల ద్వారా లక్ష96వేల కోట్లు కేటాయించిందని అన్నారు. తెలంగాణలో రెండవ అతిపెద్ద జిల్లా అయిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు కేటాయించకుండా జిల్లాను నిర్వీర్యం చేసేందుకు కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణరావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల రాజభద్రయ్య, మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు శారద, మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, పాలకుర్తి తిరుపతి, ముత్యాల దేవేందర్, దామ సతీష్, బీరం రాజిరెడ్డి, పిట్ట కిషోర్, పెండ్యాల రామకృష్ణ, తడక విక్రమ్, పల్లెబోయిన భద్రయ్య, మంతెన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# నిషేధిత మత్తుపదార్థాలు అమ్మితే కఠినచర్యలు తప్పవు

*రఘునాథపల్లి, జూలై 26 ప్రభాతవార్త :*



నిషేధిత మత్తుపదార్థాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ డి.నరేష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంతోపాటు టోల్‌ప్లాజా వద్ద కిరాణషాపులు పరిశీలించగా రూ.1500విలువగల గుట్కా పట్టుకుని నిర్వాహకులపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోకానీ గుట్కా, గంజాయి మత్తుపదార్థాలు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని, ఎవరైనా అక్రమ వానయపారం నిర్వహించినా పోలీసులకు తెలియచేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 25వేల గుట్కా పొగాకు ఉత్పత్తుల స్వాదీనం

*లింగాలఘణపురం, జూలై 26 ప్రభాతవార్త :*




మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన మల్కాపురం రవి తన కిరాణం షాపులో పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన గుట్కాలు, తంబాకు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేయగా అతనివద్ద గుట్కా, తంబాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని ఎక్కడినుంచి తీసుకవస్తున్నావని విచారణ చేయగా జనగామ జిల్లాకేంద్రానికి చెందిన విక్రమ్‌సింగ్ అనే అతనివద్ద తెలుపగా ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని ఇద్దరి వద్దనుంచి సుమారు రూ.25వేల విలువైన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈసందర్భంగా ఇరువురిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

*నెక్కొండ, జులై 26, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుఆర్ అన్నారు. ఎస్.అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3శాతం ఇది గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ అని అన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యారంగానకి సరైన నిధులు కేటాయించి పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



*పరకాల, జులై 26, ప్రభాతవార్త*

పరకాల పట్టణం 17వ వార్డుకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఆకునూరి సదానందం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.శుక్రవారం స్థానిక కౌన్సిలర్ పాలకుర్తి గోపి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి తన వంతు సహాయంగా 50కిలోల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గోపి మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయినా ఆ కుటుంబానికి తనవంతు సహాయంగా బియ్యం సహాయం చేశానన్నారు.ఇటువంటి అభాగ్య కుటుంబాలకు సహాయం చేయడం తనకు సంతృప్తిని ఇస్తుందని,అదేవిధంగా సమాజంలో చాలా మంది ఇటువంటి అవసరార్థులు ఉంటారని,ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు వారికి తోచిన సహాయం చేయాలని కోరారు.ఆకునూరి సదానందంకు 50కిలోల బియ్యాన్ని వితరణ అందజేసిన కౌన్సిలర్ పాలకుర్తి గోపిని వార్డు ప్రజలు పలువురు మేధావులు అబినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆడప రాములు, బిఆర్ఎస్ నాయకులు చందుపట్ల నరసింహారెడ్డి, యాంసాని అశోక్, దుంపేటి నాగరాజు, మహ్మద్ అల్తాఫ్, బండారి శ్రీను, సాయిని తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ చైర్మన్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

*పరకాల, జులై 26, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,వరంగల్ జిల్లా ఇండియాన్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు ఇటీవల మృతి చెందగా బిఆర్ఎస్ నేతలు పరామర్శించారు.శుక్రవారం సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మాజీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు, నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా యువ ఫౌండేషన్ ఘన నివాళి


*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

వేములవాడ పట్టణానికి చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో 1999 జూలై 26 న సాధించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివాస్ జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యుద్ధంలో మరణించిన వీర సైనికులకు నివాళిగా కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు.

# రాజకీయ కక్షతోనే కేసీఆర్‌పై నిందలు..!

మొదటి పేజీ తరువాయి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశవరంలో శుక్రవారం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు వేద పండితులు ప్రధాన గోపురం వద్దకు చేరుకొని పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ శుభా నంధదేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు, అర్చకులు వేద పండితులు కేటీఆర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లీలకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిండుకుండల ప్రవహిస్తున్న గోదావరి మాతకు పూజలు నిర్వహించారు. కన్నెపెల్లి లక్ష్మీ పంపుహౌజ్ సందర్శన కన్నె



పల్లిలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు బృందంతో కేటీఆర్ సందర్శించారు. ఇంజనీర్లని మోటార్ పంపులన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ



పంప్ హౌజ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ..రాజకీయా కక్షసాధింపుతోనే కాంగ్రెస్ పార్టీ కేసీఆర్‌ను బద్నాం చేస్తుందన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని మేడిగడ్డ ప్రాజెక్ట నిర్మించారని, మేడిగడ్డ ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌజ్‌లో 17పంపులు ఎలాంటి రిపేర్లు లేకుండా రోజూ 3టిఎంసీల నీరు ఎల్ఎండీ, ఎంఎండీలా ద్వారా తెలంగాణలోని 18లక్షల ఎకరాలకు రీరు అందిచవచ్చన్నారు. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ పార్టీ సమయం ఇస్తుందని ఆగస్టు 2 తర్వాత పంపింగ్ ద్వారా రైతులకు సాగునీరు కాంగ్రెస్ పార్టీ అందించాలని లేనిపక్షంలో 50వేల రైతులతె కలిసి కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లను బిఆర్ఎస్ పార్టీ స్టార్ట్ చేసి తెలంగాణ రైతాంగానికి నీరు అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి తరుపున ఆఫ్రికా సమావేశాల్లో పాల్గొన్న గార్ల మండలవాసి జోగిరాంనాయక్

గార్ల, జూలై26 (ప్రభాతవార్త):



గార్లమండల చిన్నబంజారా తండా గ్రామానికి చెందిన సామాజిక సేవాతత్పరుడు, బంజారాసేవా సమితి అధ్యక్షులు తేజావత్ జోగిరాం నాయక్, తేజావత్ కౌసల్య,లు ఐక్యరాజ్య సమితి ఆహ్వానం మేరకు వారం రోజుల పర్యటలో భాగంగా యుఎన్ఓ ఆఫ్రికాసిటిలో సమావేశంలో పాల్గొన్నారని బంజారా సేవాసమితి వర్గాలు తెలిపారు. గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి చేస్తున్న కృషి గాను 2020-21 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి స్పెషల్ కన్సల్టేటివ్ స్టేటస్ గుర్తింపు అభించింది. అప్రూవర్ ఫర్ ది ఎకనామిక్ అండ్ సోషల్ అఫైర్స్ రెగ్యులర్ సెషన్, కమిటి ఆన్ యునైటెడ్ నేషన్స్ హెడ్డుక్వుఆర్టర్, న్యూయార్క్ సిటి సమావేశాలకు గాను ఐక్యరాజ్యసమితి ఆహ్వానం మేరకు సమితి తరుపున పలుబిరుదులు ఇవ్వడం అనేక దేశాలలో పాల్గొనడం జరిగిందని పెర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన తేజావత్ జోగిరాం నాయక్ కు రాష్ట్ర,జిల్లా, మండల,ల నుండి పలువురు ప్రముఖులు, ప్రతినిధులు, అధి కారులు, పుర ప్రముఖులు, మేధావులు, విద్యావేత్తలు అభినందనలు తెలిపి నట్లు బంజారా సేవా సమితి వారు తెలిపారు.

# జిల్లాలో తహసీల్దార్‌ల బదిలీ

భూపాలపల్లి, జూలై26, (ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు తహసీల్దార్‌లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. గణపురం తహసీల్దార్ ఆర్ మురళీధర్‌రావును, చిట్యాల తహసీల్దార్ ఎండి ఖాజా మొహినొద్దిన్‌లను జిల్లా కలెక్టర్ కార్యాలయంకు, రేగొండ తహసీల్దార్ ఎం సత్య నారాయణస్వామిని గణపురంకు, వెయిటింగ్‌లో ఉన్న కే స్వేతను రేగొండ తహసీల్దార్‌గా, పలిమెల తహసీల్దార్ ఎన్ హేమను చిట్యాల తహసీల్దార్‌గా, భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ ఎం అనిల్‌ను పలిమెలకు, వెయిటింగ్‌లో ఉన్న పి అంజలిని భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయంకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సఖి వన్ స్టాప్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి



సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలలో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని సఖి కేంద్రాలను మహిళలు విరివిగా ఉపయోగించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం ఎక్సైజ్‌కాలనీ ఉన్న హనుమకొండ జిల్లా సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ సిబ్బందితో మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సఖి కేంద్రాలు అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించి మహిళలలో అవగాహన కల్పించాలని సూచించారు. సఖి - వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళలకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, పోలీస్ సహాయం అదే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తాత్కాలిక వసతి పొందిన వారికి కిట్‌లను కూడా ఇవ్వటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేదింపులు, హింసల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహా యాన్ని అందించడానికి వన్‌స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని అన్నారు.ఈ సఖి కేంద్రాన్ని సంప్రదించడానికి మహిళా హెల్ప్ లైన్, ఆడపిల్లల హెల్ప్ లైన్లు ఉన్నాయని అన్నారు. సఖి కేంద్రాన్ని సంప్రదించుటకు 0870245112 నెంబర్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని బాధితులకు వీడియో కౌన్సిలింగ్‌కుఏర్పాట్లు చేయాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో సఖి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు వివరిస్తూ గోడపత్రికలు అంటించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు స్థానియ ఛానల్స్‌లో వీడియోల ద్వారా సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై ప్రచారం చేసి మహిళలకు, బాలికలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. అనంతరం సఖి కేంద్రం కొరకు నిర్మిస్తున్న నూతన భవనాన్ని సందర్శించి మిగిలిఉన్న పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఒ మధురిమ, సఖి సెంటర్ ఆర్గనైజర్ హైమావతి, రహదారులు భవనాలు శాఖ ఈఈ సురేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్యాంటీన్ మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయండి

## జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జూలై 26, (ప్రభాతవార్త



బల్దియా ప్రధాన కార్యాలయం పక్కన ఉన్న క్యాంటీన్ మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. శుక్రవారం మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో కొనసాగుతున్న క్యాంటీన్ మరమ్మతు పనులను కమిషనర్ పరిశీలించారు. మిగిలిన పెయింట్ తదితర పనులను వేగవంతంగా పూర్తి చేసి నిర్వహణకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట ఇంచార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, టిపిఆర్ఓ కోల రాజేష్, మెప్మా టిఎంసి రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలి

## -ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో నిరుపేద పిల్లలు, గర్భిణీలకు మెరుగైన సేవలు అందించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మినీ సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి సమీక్షించారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతీ కేంద్రంలో ప్రభుత్వ లక్ష్యాన్ని ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాల్లోని ఎస్సీ ఎస్టీ కేంద్రాల్లో నిరంతర పర్యటనలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలని అలాగే పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 349అంగన్‌వాడీ కేంనరదాల్లో ప్రభుత్వ మెనూ తప్పక అమలు చేయాలని, పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల, బరువుపై ప్రత్యేకదృష్టిపెట్టాలన్నారు. పోషణ్ అభియాన్, బేటీబచావ్, బేటీ పడావోపై గ్రామాల్లో విస్తృత కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. ఐసీడీఎస్ ద్వారా పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్యపరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, రెఫరల్ సేవలు అందాలని సూచించారు. నియోజకవర్గంలోగల కేంద్రాలను తనిఖీలు తప్పక చేస్తానని తెలిపారు.

**-పూర్వ ప్రాథమిక విద్యకు అధికప్రాధాన్యత..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో గర్భిణీలు, బాలింతలు 2212మంది, ఏడునెలల పిల్లల నుంచి మూడు సంవత్సరాల పిల్లల 17,673మంది, అలాగే 3సంవత్సరాల నుంచి 6సంవత్సరాల పిల్లలు 1404మంది ఉన్నారని తెలిపారు. స్వంత అంగన్‌వాడీ కేంద్రాల్లో రూ.36వేల చొప్పున, త్వరలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పిల్లల పోషణ స్థాయిని గ్రోత్‌కార్డుతో గుర్తించి పిల్లల తల్లిదండ్రులకు అందిస్తున్నామన్నారు. అదే విధంగా పోషణ ట్రాక్ యాప్ ద్వారా రోజువారి అటెండెన్స్ వేయడం జరుగుతుందన్నారు. ప్రపతీ కేంద్రంలో కిచన్ గార్డెన్స్ చేపట్టడం జరిగింద న్నారు. సఖీ కేంద్రం ద్వారా 960వివిధ రకాల కేసులకు గాను 887కేసులు పరిష్క రించామని, అలాగే 73కేసులు త్వరలో పరిశీలన అనంతరం పరిష్క రించనున్నట్లు తెలిపారు. పిల్లల దత్తత, ఆపరేసన్ ముస్కాన్, బాల్య వయస్సు, పిల్లల పెళ్లిళ్ల నిలిపివేయడంలో పకడ్బందీ చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో డీడబ్ల్యుఓ జయంతి, ఆర్‌డీఓ కొమురయ్య, సీడీపీవోలు సూపర్‌వైజర్లు, పీఆర్ ఏఈలు పాల్గొన్నారు.

